Regd. No. H. 18

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 1-5-70

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 17

2-5-70 శనివారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
Fist Full of
Diamonds
గూఢచారిచిత్రం - కలర్.

## ఆచరణలో అన్నివిషయాల్లో ఉపరాష్ట్రమే!

# ప్రత్యేక కాంగ్రెస్ సంఘమూ ఇస్తే ఆ అసంతృప్తి పోదా!

ఒకొకప్పుడు రాజకీయవేత్తలు పైకిచెప్పే మాటలను నమ్మడం కష్టం. తమ నోటనే తమకేమాత్రం ఇష్టం వికలిగించి ఎప్పు నేనలా అనలేదని విస్మారం తడుముకోకుండా చెప్పేస్తారు.

క్రితం వారం తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డా॥ చెన్నారెడ్డి, విలేఖరులతో మాట్లాడుతూ- తెలంగాణాకు ఉపరాష్ట్ర ప్రతిపత్తినిగూర్చి, నాతో ముఖ్యమంత్రి సన్నిహితులైనవారు, కార్మిక మంత్రి టి. సంజీవరెడ్డి లాంటి ఒకరిద్దరు ప్రస్తావించారు. ఐతే ఈ ప్రాతిపదికపై దానికోసం మంతనాలు జరుగుతున్నాయంటే ముఖ్యమంత్రి వెంటనే కాదంటారు కనుక ప్రధాని వర్గనుంచి నేరుగా సందేశమేదీ రానిది, నేనేమీ వ్యాఖ్యానించ దలుచుకోలేదు- అని చెప్పారు.

ఉపరాష్ట్ర ప్రతిపత్తికి మీరుసుముఖులా అంటే ప్రజలు కనుక అందుకు అంగీకరిస్తే నాకు ఆమోదయోగ్యమేనని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు. ఇది ఒకరకంగా సరియైన సమాధానం చెప్పకుండా తప్పించుకొనడమే. నిజానికి తెలంగాణా నాయకుల్లో, తీవ్రవాదులు కానివారిలో ఒకరకమైన ఉపరాష్ట్ర ప్రతిపత్తి ఆధారంగా తెలంగాణా సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించవచ్చునన్న ఆలోచనవుంది. కాని ఇందుకు ప్రజాసమితి అధ్యక్షుడుగా డాక్టర్ చెన్నారెడ్డి బహిరంగంగా అంగీకరించడం సాధ్యమైనదికాదు.

ఉపరాష్ట్రం పేరులో కాకపోయినా ఆచరణలో ఉపరాష్ట్రానికి ఉండవలసిన హంగులన్నింటినీ కలిగించి ప్రత్యేక రాష్ట్ర వాదం మళ్ళీ తలెత్తకుండా చూడాలనే ఉద్దేశం సమైక్యతావాదుల్లో లేకపోలేదు. ప్రధానమంత్రికూడా ఈ రకంగానే ఆలోచన చేస్తున్నారని నమ్మకమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాని బ్రహ్మానందరెడ్డిగారు మాత్రం, నాన్సెన్స్ ఉపరాష్ట్రం ఏమిటి, మంతనాలేమిటి- అంతా ఉట్టిదేనని విలేఖరులకు చెప్పారు.

అసలింతకూ ఈ ఉప రాష్ట్ర ప్రతిపత్తి ఏమిటి? దాని స్వరూప స్వభావాలేమిటి అనేది ఎవరికీ తెలియదు. కొండా లక్ష్మణ్

### మా హైదరాబాదు విలేఖరి

బాపూజీగారు మంత్రివర్గంనుంచి రాజీనామా పెట్టకపూర్వమే, "సబ్-స్టేట్" సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఇది ఎలా వుండాలో ఆనాడుకూడా లక్ష్మణ్ గారు వివరించలేక పోయారు.

కాని దీనినిగూర్చి ప్రత్యేకరాష్ట్రవాదులు కాని సమైక్యతావాదులుకాని బెదరవలసిన పనిలేదు. ఆంధ్రప్రదేశ్ అవతరణనాటినుంచి కూడా తెలంగాణాకు ప్రాంతీయ సంఘ మంటూవుంది. దీనికి మూలం ఆంధ్ర తెలంగాణా నాయకులమధ్య జరిగిన పెద్ద మనుష్యుల ఒప్పందం. దీనిప్రకారం కొంతకాలందాక ఉద్యోగాల విషయంలో, అభివృద్ధి విషయంలో, తెలంగాణాకుచెందిన బడ్జెటు అదనపు మొత్తాలను తెలంగాణా అవసరాలకై వెచ్చించడం విషయంలో, హామీలనిచ్చారు. ఈ హామీలను సక్రమంగా పాటించడం జరగలేదని అందరూ అంగీకరించినదే. అంతేకాక ప్రాంతీయ సంఘం, తెలంగాణా ప్రయోజనాలను పరిరక్షించలేకపోయిందికాబట్టి దాని అధికారాలను విస్తృతం చేయాలనికూడా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించాయి. ప్రాంతీయ సంఘంపై రాష్ట్రపతి వుత్తర్వును సవరిస్తూ ఇటీవలనే వుత్తర్వును కూడా కేంద్రం జారీచేసింది. రాష్ట్రప్రభుత్వంలో తెలంగాణా వ్యవహారాలపై ఒక అదనపు ప్రభుత్వ కార్యదర్శిని ఇతర సిబ్బందినీ ఏర్పాటుచేశారు. తెలంగాణా అభ్యున్నతి బాధ్యతను కేంద్రం స్వయంగా స్వీకరించడమేకాక, ఒక కేంద్ర సంఘం ద్వారా అభివృద్ధిపనులు సక్రమంగా జరిగేట్టు చూడడానికి పర్యవేక్షణ చేయడానికి ఏర్పాటు జరిగింది.

తెలంగాణాకు సంబంధించినంతవరకు బడ్జెటును పరిశీలించే హక్కుకూడా ప్రాంతీయ సంఘానికి ఇచ్చారు. ఇంతకంటే మించి ఉపరాష్ట్రంలో ఏముంటాయి? వేరే శాసనసభ, మంత్రివర్గం లేనిమాట నిజమే. ప్రాంతీయ సంఘం అధికారాలను పెంచితే లేదా ఆచరణలోనైనా ఆ సంఘం భావాలను, నిర్ణయాలను గౌరవించడం జరిగితే, ప్రత్యేక శాసనసభా వుద్దేశం నెరవేరక పోదు.

పోతే మంత్రివర్గం సమస్య రాజకీయమైనది. మొదటినుంచి తెలంగాణాసమస్య జటిలం కావడానికి రాజకీయమే కారణమనడం అతిశయోక్తి కాదు. ఇది నాయకత్వా

—కొరవ 8 వ పేజీలో

## కౌన్సిల్ ఎన్నికలు

# గునుపాటి రామచంద్రా రెడ్డి అభ్యర్థిత్వానికి ముఖ్యమంత్రి ముద్ర

### రెండవ అభ్యర్థిగా పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి?



శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి

స్థానిక సంస్థల నియోజక వర్గంనుండి శాసనమండలి రెండు స్థానాలకు నెల్లూరు జిల్లానుండి జూన్లో జరగవలసిన ఎన్నికలో ఒక అభ్యర్థిగా శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారి పేరుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మొన్న హార్స్లీహిల్స్ మకాంలో తన ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తున్నది. రెండవ అభ్యర్థిగా మాజీ శాసనసభ్యుడు శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు వుండవచ్చునని కూడా తెలుస్తున్నది.

రామచంద్రారెడ్డిగారు నిన్న (30 తేది) మంచిరోజుకాబట్టి ప్రచారంకూడా ప్రారంభించారు; తొట్టతొలుతగా తన స్వగ్రామమైన ఇందుకూరుపేట పంచాయతీ అధ్యక్షుని ఓటు అడిగారు. అది అడక్కపోయినా వచ్చే ఓటేననుకోండి!

రామచంద్రారెడ్డిగారి అభ్యర్థిత్వానికి మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి చాల [illegible], సులభంగా ముఖ్యమంత్రి ఆమోదాన్ని సంపాదించగలిగ్నారు. మొదటి సంగతి- రామచంద్రారెడ్డికి శాసనసభా రంగానికి పోవాలనే ఆసక్తిలేదు, వుత్సాహమూ లేదు. అటువంటి వ్యక్తిలో సంజీవరెడ్డి వుత్సుకత రేకెత్తించాడు, వుత్సాహం కల్గించాడు, రంగంలో దింపాడు. ముఖ్యమంత్రి శ్రీశైలంలోవుంటే అక్కడకు తీసుకపోయి, అక్కడ వ్యవధిలేకుంటే హైదరాబాదుకుచేర్చి, అక్కడ రామచంద్రారెడ్డిగారి అభ్యర్థిత్వాన్నిగూర్చి ప్రాథమిక ప్రస్తావన గావించాడు. హైదరాబాదులోనే ముఖ్యమంత్రిలో సుముఖత వ్యక్తమైంది. ఆ సుముఖతను ఆమోదంగా మార్చడానికి; 29 తేది ముఖ్యమంత్రివద్దకు హార్స్లీహిల్స్కు ఒక పెద్ద రాయబార వర్గాన్ని నడిపాడు. టి. వి. రెడ్డి శ్రీ చంద్రశేఖరరెడ్డి నాయకత్వాన జిల్లాలోని సమితి అధ్యక్షులందరూ ముఖ్యమంత్రినికలుసుకొని, రామచంద్రారెడ్డిగారిని అభ్యర్థిగా నిర్ణయించమని కోరారు. తాను- చంద్రశేఖరరెడ్డి కూడా రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని కోరుతున్నామని సంజీవ రెడ్డి చెప్పారు. ఎస్. వి. కృష్ణారెడ్డి అభ్యర్థిత్వానికి

—కొరవ 8 వ పేజీలో

DWARAKA

Stockists:

MAFATLAL GROUP MILLS

WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS

TRUNK ROAD—NELLORE

Telephone: 946.

Latest & Moderate Varieties Available.

Rates fixed by the Government & Mills.

డయిమండ్ ఎపిసీ - ఆస్ట్రోకోజ్ రబ్బర్లు - నిర్మల్ రబ్బరు బెల్టులు

నెల్లూరుజిల్లాకు అనుమతిపొందిన స్టాకిస్టులు:

సాధు నారాయణరావు & కో

సంతపేట ఫోను: 929 నెల్లూరు.

రైసుమిల్లు సామానులు, బాల్ బేరింగులు — రబ్బరు బెల్టులు — కోతమిషన్ బ్లేడ్లు — సానరాళ్ళు అతితక్కువ ధరలకు లభించును.

డీలర్లు: ప్రతాప్ హల్లరు సామానులు, పుల్లీలు, డన్లప్ రబ్బరు బెల్టులు.

## గొప్ప పుష్పపల్లకి మహోత్సవాహ్వానము

నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసియుండు శ్రీ తల్పగిరి రంగనాథ స్వామివారికి 10-5-70 తేది రాత్రి 10 గంటలకు పుష్పపల్లకి ఉత్సవము జరుగును. గాన ప్రజా భక్తాగ్రేసరులెల్లరు విచ్చేయ వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు,
భక్తజనసేవకులు.


## Enrolment Notice

### V. R. College & High School Old Boys' Constituency

Old Students of V. R. College & High School who completed 21 years of age before 31-5-1970 and last left the institution two years prior to 31-5-70 after putting in atleast a period of one year's study and are not students elsewhere alone are eligible to be enrolled an application in the prescribed form along with a certified extract from the admission register of the V.R. High School or College which they last left and a no dues certificate with a receipt for a fee of Rs. 5/- paid there for in the Election Office or sent to the secretary of the Committee by Money Order. Application forms, Election bye-laws giving details of qualifications for voters and candidates and the revised printed list of existing voters will be on sale in the Election Office in the College premises from 8 a.m. to 11 a.m. on working days from 1-5-70 till 31-5-70 for 10 ps. Rs. 2/- and Rs. 15/- respectively. Application forms will also be sent by post if a prepaid self-addressed postal envelope with an extra postal stamp of 10ps is enclosed.

— M. A. SESHA REDDY,
Secretary,
V. R. College & High School Committee, Nellore.

In the Court of the District Munsiff at BODHAN.

O. S. No. 169 of 1969.

The Nizam Sugar Factory Ltd. Shakkarnagar through its Administrative Officer — Plaintiff

Sree Ramulu — Defendants.

Sri Sree Ramulu, S/o Balaiah, aged about 50 years, Hindu, Cultivation and Labour Contractor, R/o Sirpalli, Mahaboobnagar (Dt.)

Please take notice that the above mentioned Plaintiff filed the above suit against you and some other defendants for recovery of money on the basis of agreement and pronote. The said suit stands posted to 4—6—70 for your appearance. As you are avoiding to take summons, it is ordered that the notice be served on you by publishing in a paper. If you fail to appear on 4—6—70 the matter will be decided in your absence.

— G. SUBBA RAO
Advocate, Bodhan

# జమీన్‌రైతు

శ్రీ సాధారణ చైత్ర బహుళ ఏకాదశి 1-5-70

## పంచాయితీ ఎన్నికలు

ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికల కార్యక్రమం ప్రకటితమైంది. సంవత్సరం క్రితం జరగవలసిన ఎన్నికలు ఇవి. తెలంగాణా ఆందోళనవల్ల అప్పుడు ఆగిపోయాయి. ఇప్పుడైనా జరగతాయనే నమ్మకం ఎవ్వరికీ లేదు. ఏ చిన్న ఆటంకం వచ్చినా నిల్చిపోతాయనే భయం.

మామూలు ప్రజలకు ఎన్నికలు జరిగినా జరక్కపోయినా చింతలేదు. ఎప్పుడు జరిగినా విచారంలేదు. వాయిదా పడినా నష్టంలేదు. కాని పంచాయతీరాజులు, సమితిరాజులు కావాలనుకున్నవారికి మాత్రం వాయిదాపడితే కష్టము, నష్టమూ రెండూ! ఈరోజుల్లో ఎన్నికలంటే సులభం కాదు. గ్రామం చిన్నదికావచ్చు కాని, ఖర్చుమాత్రం ఏ పార్లమెంటు ఎలక్షనుకు అయ్యేంతో అవుతుంది. ఇదివరలో లక్ష రూపాయలవరకు పంచాయతీ ఎన్నికలలో తగలేసుకున్న గ్రామాలు లేకపోలేదు. ఎన్నికలకు ముందు కనీసం ఒకటిరెండు మాసాలకుముందు నుండే ప్రయత్నం ప్రారంభించాలి; ఎవరు ఎవరిమనిషో తేల్చుకోవాలి; వ్యతిరేకంగా వున్నవాణ్ణి లాక్కోవాలి; వూగిసలాడే వాణ్ణి గట్టిపరచుకోవాలి; ఓటర్ల అవసరాలు తీర్చాలి; దళారీలను మేపాలి- ఈవిధంగా ఎంతో శ్రమ, ఎంతో ఖర్చు. ఇంత ప్రయత్నం జరిగినతర్వాత ఆఖరు క్షణంలో ఎన్నికలు వాయిదా పడినా యుంటే, అభ్యర్థులు కూలిపోతారు! తెలంగాణా వుద్యమం మళ్లీ ప్రారంభమైంది; అయినా కార్యక్రమం ప్రకటితమైంది కాబట్టి, యీసారి వాయిదాపడవనే భావిస్తాము.

రాష్ట్రంలోని 15991 పంచాయితీలకు ఎనిమిది అంచెలలో పోలింగు జరుగుతుంది. మే 22 తేది నామినేషన్లు, 23 తేది పరిశీలన, 26 తేది ఉపసంహరణ; జూన్ 7, 9, 11, 13, 15, 17, 19, 21 తేదులలో పోలింగు. ఒకసమితి పరిధిలోని పంచాయితీలలో ఒకేరోజు పోలింగు వుంటుంది. ఈ ఎన్నికలలో దాదాపు 1కోటి 60 లక్షలమంది ఓటర్లు పాల్గొంటారు.

ఈ పంచాయతీ ఎన్నికలను 'మినీ జనరల్ ఎలక్షన్' అని వ్యాఖ్యానిస్తున్నారు. అంటే ఒక చిన్న సాధారణ ఎన్నిక అని దీని అర్థం. ఇది చిన్న సాధారణ ఎన్నికేమికాదు. రాష్ట్రంలోని గ్రామీణప్రజల్లో సగంమంది పాల్గొంటూ, 75 లక్షల రూపాయలు ఖర్చయ్యే యీ ఎన్నిక చిన్న సాధారణఎన్నిక ఎట్లా అవుతుంది? ఇది మామూలు జనరల్ ఎన్నికకంటే తక్కువేమీకాదు. ఇంకా సాధారణ ఎన్నికకంటే ఆవేశాల్లో, వుద్రేకాలలో, పట్టింపులలో, ప్రతిష్ఠలలో, వ్యయంలో కూడా పంచాయతీ ఎన్నికలే పెద్దవని చెప్పవచ్చు. శాసనసభకైతే 300 నియోజకవర్గాలలో మాత్రమే ఎన్నిక. మహా ఎక్కువగావుంటే 1200 మంది కంటే అభ్యర్థులుండరు. కాని 16 వేల పంచాయితీలంటే, 16 శాసనసభ నియోజకవర్గాలతో సమానమేనని మా అభిప్రాయం. సరైనదారిలోవుంటే, ఈ పంచాయతీ ఎన్నికలనేవి గొప్ప ప్రజాస్వామ్య ప్రయోగమేగదా!

పంచాయతీల వుద్దేశ్యం మంచిదే. పంచాయతీ రాజ్య ఆశయమూ వుత్తమమైనదే. కాని వుద్దేశ్యాలకు, ఆశయాలకు వ్యత్యాసం విరుద్ధంగా వుంటున్నందువల్లనే; పంచాయతీ అంటే ప్రజల్లో వుత్సాహమూలేదు, గౌరవమూలేదు. పంచాయతీ ఎన్నికల వల్ల గ్రామాలకు మంచికంటే చెడే ఎక్కువగా జరుగుతున్నదనే అభిప్రాయం గాఢంగా నాటుకొనివుంది. పంచాయతీ ఎన్నికలు పార్టీలతో ప్రారంభమవుతున్నాయి; కక్షలతో ప్రారంభమవుతున్నాయి; పగలు, సెగలతో ప్రారంభమవుతున్నాయి. గ్రామాలు రెండుగా చీలిపోతున్నాయి; ఎలక్షన్‌స్పర్థలు శాశ్వతంగా వుండిపోతున్నాయి; హత్యలు, కొట్లాటలకు దారితీస్తున్నాయి; ప్రశాంతంగా, చల్లగా, కళకళమంటూ వుండవలసిన పల్లెలు అగ్నిమంటలతో తగలబడి పోతున్నాయి. పంచాయతీ ఎన్నికలు తెచ్చిపెట్టిన మొదటి ముప్పు యిది.

ఇంకోరకంగాచూస్తే- పార్టీలతో, పగలతో ప్రారంభమయ్యే పంచాయితీల పాలన, అవిధంగానేవుంటున్నది. అసలు ఎన్నికోబడేవ్యక్తికి, ఓడిపోయేవ్యక్తికి మధ్య తేడా ఒకటో రెండోకంటే మించివుండదు. అంటే ఎన్నికయ్యేవ్యక్తి సగం గ్రామానికిమాత్రం ప్రాతినిధ్యం వహిస్తాడన్నమాట. ఆ సగం ప్రాతినిధ్యం పంచాయితీ పాలనలోకూడా ప్రతిబింబిస్తుంది. ఎన్నికోబడే ఆయన తాను ఏదైనా చేయవలసింది తనను బలపరచినవారికో, తనకు బలంయిచ్చిన వార్డులకో తప్ప, గ్రామ సమష్టిశ్రేయానికి పాటుపడాలనుకోడు. పంచాయతీ నిధులు గ్రామస్తులందరి సమష్టి సొత్తు అనుకోడు. తనను బలపరచినవారికి మాత్రం సహాయం చేసుకునేవాళ్లు కొందరైతే, తన విరోధులకు సహాయంచేయకపోగా వేపుక తినేవాళ్లు మరికొందరు!

మూడోరకం ఒకటుంది: తాము ఎన్నికైంది గ్రామాభివృద్ధికనే మాటే మరచిపోతారు. తన గొప్పతనంచూపి ఆపదవిని తన కిద్వారనుకుంటారు. అది అలంకార ప్రాయమేకాని, గ్రామసేవకు వుద్దేశించిందనుకోడు. సమితిలో ఓటువ్యడమో, సమితి మీటింగులకు హాజరుకావడమో తప్ప; పంచాయతీ మీటింగులు జరపాలని, గ్రామాభివృద్ధికి కృషిచేయాలనే ధ్యాసే వుండదు. పేరుకు వీరు ప్రెసిడెంట్లు: పరిపాలన చేసేదంతా గుమాస్తాలుగావుంటారు. ఐదేళ్లపాటు ఖాళీ మినిట్ పుస్తకాలున్న పంచాయతీలు, పాత ప్రెసిడెంట్లపేరునుండి సేవింగ్స్ అకౌంటు కూడామార్చుకోని పంచాయితీలు బోలెడున్నాయి.

నాలుగోరకం కొందరున్నారు: పంచాయితీ నిధులు గుటకాయస్వాహాచేసి, గుట్టుగా కూర్చునేవాళ్లూ ఎంతోమంది వున్నారు. పంచాయతీ అధ్యక్షత అవకాశం దక్కినంతలో భోంచేయడానికేనని భావించేవారున్నారు.

ఇన్ని అనర్థాలతో కూడినది ఇప్పటి మన పంచాయతీ వ్యవస్థ. సమితులు, పరిషత్తులు వచ్చినతర్వాత నాయకులే గ్రామాలలో వుండు పెడుతున్నారు, పార్టీలు పెంచుతున్నారు, ద్వేషాలు రగుల్కొల్పుతున్నారు, పల్లెలను శిథిలం చేస్తున్నారు. ఏది వ్యమేయం లేకుంటే, పంచాయతీరాజ్యంపట్ల అంతగాలేకుంటే, పంచాయతీ ఎన్నికలపట్ల ప్రజల ఆసక్తి కూడా అంతగా వుండేదికాదు; ఇన్ని చెడ్డ లకు ఆస్కారం కలిగేదికాదు. పంచాయతీ ఎన్నికలు జరగబోతున్నాయంటే, ఈ దృశ్యాలన్నీ కళ్లముందు మెదలుతున్నాయి. వీటన్నిటిని చక్కదిద్ది, పంచాయతీలను ప్రయోజనకరమైన ఆదర్శసంస్థలుగా రూపొందించుకోవడం గ్రామప్రజల చేతుల్లోవుంది. తమ వూళ్లను బాగుపరచుకోవడమో, భ్రష్టుచేసుకోవడమో వారివైఖరిమీదనేవుంటుంది. తమ గ్రామాభ్యుదయంపట్ల తమకే లక్ష్యంలేకుంటే, ఇతరులెవ్వరికీ పట్టవలసిన అవసరంలేదు. పంచాయతీ ఎన్నికలలో పాల్గొనబోయే 160 లక్షల గ్రామీణ ప్రజలు యీ సత్యాన్ని మనసులో వుంచుకోవాలని కోరుతున్నాము.

# ఈ వారం విశేషాలు

### గండందాటిన శ్రీగిరి— మరణించిన విలేఖరి

మనరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి యిటీవల భూటాన్ పర్యటన ముగించుకొని సిక్కింకు బయలుదేరి వెళ్ళవల్సివుండగా వాతావరణం సరిగా లేకపోవడంతో వాయిదా వేసుకుని విమాన ప్రయాణం గాకుండా భూటాన్‌రాజుతో కల్సి కారులో పశ్చిమబెంగాల్ సరిహద్దునవున్న వాళనగిరానికి పర్వత రహదారిలో ప్రయాణిస్తుండగా వాళ కొండపైనుండి పెద్ద రాయి దొర్లిపడింది. గిరిగారి కారు దాటిపోయిన కొన్ని సెకండ్లకే ఆబండ వెనుక వస్తున్న జీపుపైనపడి అందులో ప్రయాణిస్తున్న 'సమాచారభారతి' పత్రిక విలేఖరి శ్రీ వంకటేశ్వర్మ అనే ఆయన వెంటనే చనిపోయాడు. మరో విలేఖరి స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

### చైనా అణ్వస్త్రాల బెడద: ఇండియా ఆందోళన

1964 లో చైనా మొదటి అణ్వస్త్రాన్ని పేల్చింది. తర్వాత అది పేల్చిన మరికొన్ని అణ్వస్త్రాలలో శక్తివంతమైన హైడ్రోజన్ బాంబులుకూడా వున్నాయి. ఇప్పుడు అది యీ శక్తివంతమైన అణుబాంబులు హైడ్రోజన్ బాంబులను ఖండాంతరాలకు ఏ నిర్దిష్ట ప్రదేశాలకైనా అవలీలగా ప్రయోగించగలిగే రాకెట్‌శక్తిని పొందగలిగిన దశకు చేరుకున్నదని మొన్న చైనా భూమి కక్ష్యలోకి జయప్రదంగా ప్రయోగించిన కృత్రిమ వుపగ్రహం చాటి చెప్తున్నది.

ఇదిచూచి ఇండియా పునరాలోచనలో పడ్డదని అనుకోడానికిలేదు. ఢిల్లీ వాతావరణం ఇప్పుడు ప్రివీపర్సుల రద్దు, ఐ. సి. ఎస్. అధికారుల ప్రత్యేక హక్కులరద్దు గలాటాలో తిరుగాడుతున్నది. విస్పష్టమైన విదేశాంగ విధానం, రక్షణ విధానాలను రూపొందించే ఆలోచనలవైపు మళ్లించే స్థితిలోవున్నామా? అన్ని గాంధీ సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చిన మన ప్రభుత్వ వర్గీయులు పొరుగు అణ్వస్త్రాల తయారీ విషయంలోమాత్రం 'అహింసా విధానాన్ని' వల్లిస్తూ వస్తున్నారు!

ఏమైనా పార్లమెంట్లోను, ప్రభుత్వ వర్గాల్లోను ఆందోళన వ్యక్తమైంది. ఇండియా అణ్వస్త్రాలను తయారు చేయదంటూనే, శాస్త్ర, పరిశోధనలకు పనికొచ్చే వాక వుపగ్రహాన్ని వచ్చే ఐదేళ్లలోగా భూమి కక్ష్యలోకి పంపగలదనే 'హామీ'ని రక్షణమంత్రి స్వరణసింగ్ పార్లమెంటులో వెల్లడించారు. రోదసీ కార్యక్రమాల కృషిని, అణుశక్తి వుత్పత్తి కృషిని అధికం చేసుకోవల్సిన అవసరం వుందనికూడా ఆయన అన్నారు. అంతే మనవారిలోకూడా విస్పష్టమైన పునరాలోచన ప్రారంభమైందా?

### నక్సలైట్ బాంబులు

ఈ పెద్ద బాంబులను ప్రేల్చలేకపోయినా దేశంలో నాటుబాంబుల ప్రేలుళ్ళు జాస్తి అవుతున్నాయి. కలకత్తాలో నిత్యం కాలేజీలమీదా, పోలీసు స్టేషనులమీద బాంబుప్రేలుళ్ళ వార్తలను వింటూనే వున్నాం. (హైదరాబాదు సింథటిక్ మందుల ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న సమ్మె సందర్భంగా కూడా మొన్న రెండు బాంబులు పేలాయి) కలకత్తా నక్సలైట్ నాయకుడు కానూసన్యాల్‌గారు ప్రస్తుతం నేపాల్‌లో తేలివున్నారట.

ఇంతకాలంగా కలకత్తాలో 'లిబరేషన్' 'దేశవ్రతి' వంటి నక్సలైట్ పత్రికలను, ఇతర సాహిత్యాన్ని అచ్చువేస్తున్న ప్రచురణ సంస్థల కార్యాలయంపై పోలీసులు మొన్న దాడిచేసి ఆ ఆఫీసుకు తాళాలువేసి బిగించారు. అయితే ఆ ఎడిటర్లు మాత్రం పోలీసులకు దొరకనట్లులేదు.

అస్సాం సరిహద్దు ప్రాంతాల్లో రహస్య స్థావరాలు ఏర్పర్చుకుని దీర్ఘకాలిక గెరిల్లా యుద్ధాన్ని సాగించేందుకు నక్సలైట్లు పథకం వేసుకొన్నట్లు; గుజరాత్, మహారాష్ట్రవంటి ప్రాంతాల్లోకూడా నక్సలైట్ వుద్యమం ప్రాకివుందని ఇటీవలి వార్తలు తెలుపుతున్నాయి.

### అవీ — ఇవీ

● హైదరాబాదు, బెంగుళూరు, లక్నో, పాట్నా, త్రివేండ్రం లలో వున్న అమెరికా సమాచార కార్యాలయాలను మూసివేసేందుకు మేనెల 18 తేది నుండి మూడో నెల రోజుల గడువు కేంద్ర ప్రభుత్వం పొడిగించిందట. అయితే త్రివేండ్రంలో రష్యావారి సమాచార కేంద్రం విషయమై కేరళ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో యింకా ఏవో వుత్తర ప్రత్యుత్తరాలు జరిపిన మీదట సోవియట్ కార్యాలయం కట్టించేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించిందట. ఇట్లనే లక్నోలో అమెరికా సమాచార కార్యాలయాన్ని కొనసాగించేందుకు సర్వప్రయత్నాలూ చేస్తున్నారు. చూద్దాం ఆగొడవ ఏమవుతుందో?

● ఐ. సి. ఎస్. ఆఫీసర్లకు రాజ్యాంగంలోవున్న ప్రత్యేక హక్కులను రద్దుచేయాలని కోరుతూ శ్రీ మధులిమాయే తెచ్చిన రాజ్యాంగ సవరణబిల్లుకు ఇందిరమ్మ కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ సహకారం వుండి, పార్టీ విప్పు జారీచేయకపోవడంతో అవసరమైన మూడింట రెండువంతుల మెజారిటీరాక వీగిపోయింది. ఇట్లాంటి అప్రతిష్ఠాకరమైన ఘటనలు ఇందిరమ్మ ప్రభుత్వానికి ఎన్నిజరిగినా [illegible]?

● ఈ సంవత్సరం దేశం మొత్తంమీద ఐ. ఏ. ఎస్. కు సెలక్టు అయిన 100 మంది విద్యార్థుల్లో మొదటి రెండు స్థానాలను ఇద్దరు అమ్మాయిలు పొందారు.

● ఇటీవల పాట్నాలో బాల ప్రజాస్వామ్య సదస్సులో ఆచార్య రంగాగారు పునస్సాగిస్తుంటే ఆయనపై దుండగులు కొందరు బాంబులు ప్రేల్చారు. గతంలో జ్యోతిబాసుపైనకూడా ఇట్లాంటి దుండగచర్య జరిగింది.

● ముఖ్యమైన మందుల ధరలను తగ్గిస్తూ కొత్తగా మందుల ధరలపట్టికను ప్రవేశపెడ్తూ మంత్రి శ్రీ త్రిగుణసేన్ పార్లమెంట్లో ప్రకటించారు. అబ్బా ఎన్నాళ్లకు!

# న్యాయస్థానాలు—శాసనసభల ఘర్షణ : శ్రీ గిరి ఆదర్శం

## శివసేనతో రాజీపడేవారు నగ్జలైట్లను రాజకీయంగా ఢీకొనగలరా!

మన న్యాయస్థానాలకు, శాసనసభలకు కొంతకాలంగా ఘర్షణ పెరిగింది. ఎప్పటికప్పుడు అది ఏదో విధాన సమసిపోయింది. ఇటీవల మళ్ళీ రేగింది.

న్యాయం, శాసనం వేర్వేరయితే జాతీయ జీవనమే వ్యర్థం. అన్ని సమాజ శ్రేయానికి తోడ్పడవలసినదే. మనం అభ్యుదయం వాంఛిస్తున్నాము. ప్రగతి హితకరమైన మార్పులు ఎప్పటికప్పుడు కోరుతూ వుంటాము. ఇందుకనుగుణంగా రాజ్యాంగ ప్రణాళిక, న్యాయ నిర్ణయం, శాసన నిర్మాణం జరుగవలెను. ఈ గమనిక మనసులో వుంటే న్యాయపీఠాలకు—శాసనసభలకు మధ్య అప్పుడప్పుడు వచ్చే పేచీలు ఏదో విధాన పరిష్కారమై పోతాయి.

ఇంకొక విషయం గమనంలో వుంచవలెను. అగస్టు విప్లవంలో మన గమ్యాన్ని లోకానికి ప్రకటించాము. అదీ మన సంస్కారం. అందుకను గుణంగా, పెండాలతో కూడినట్లుగా మన నడవడి వుండవలెను.

మన రాజ్యం స్థగితమైపోలేదు. ఎంతో ముందుకు పోవలసివున్నాము. ఈ తరుణంలో న్యాయపీఠానికి చేయూత నవసరించింది, వ్యక్తిగా దానికి లోనై వర్తించి, అపూర్వమైన విధాన, మన రాష్ట్రపతి వి. వి. గిరి అధికారం సర్వాధికారం న్యాయపీఠానికి కట్టబడి వుండవలసిన వ్యక్తం చేస్తూ మన రాజ్యాంగానికి అమూల్యమైన ఆదరణాన్ని ప్రసాదించారు. గిరి, సిపు దళవుకుళ్లప, సంత యందేదు, సిదళ పోటాటు పేలానికి దళ తిరిగింది.

ఇక ఎవరు గొప్ప—న్యాయమూర్తియా, శాసనకర్తయా అనే శుష్కవాదాన్ని విడనాడండి. తమతమ స్థానాల ప్రాశస్త్యాన్ని, హద్దులను గౌరవించుకోండి. అందరికీ ఇదే గదా గిరి ప్రవచనం!

అమెరికాలో అధ్యక్షుని సూచనలను ఎగరగొట్టి ఎగువ శాసనమండలి న్యాయమూర్తులుగా కొందరి నియామకాన్ని అడ్డుకున్నది. ఐన్నాళ్ళయినా అమెరికా రాజ్యాంగంలో ఇటువంటి పేచీలు తప్పటంలేదు. దిగువ శాసనమండలి మరొక న్యాయమూర్తిని విచారణకై పిలుస్తున్నది.

అటువంటప్పుడు శైశవావస్థలోవున్న మన రాజ్యాంగాన్ని మనం ఎంతో జాగ్రత్తగా నడుపుకుంటే గాని కథ ముందుకు సాగిపోదు. అందువలన రాష్ట్రపతి మనకు నేర్పిన పాఠం అమూల్యమైనది.

## వారం వార్తలు

చరిత్రలో ఏ రాజ్యముఖ్యుడు తానై న్యాయమూర్తులకు మోకరిల్లి తనపక్షాన సాక్ష్యం ఇచ్చుచున్న దృష్టాంతంలేదు. ఏదో ఒక ఆరోపణపై ముద్దాయిగా వచ్చిన వారేగాని, ఈ విధంగా తన ప్రత్యేక సౌకర్యాన్ని విసర్జించి బహిరంగంగా వచ్చి నిల్చి పల్కిన వారెవరున్నారు?

నమోః! నిన్నంకోయంగా!

ప రాష్ట్రపతి అంటారా, ఏమో, ఇంత కంటె అద్భుతమైన దృశ్యాన్ని భావి తరానికి చూపగల్గిన మొనగాడు లేడే మొన కర్తె మన – లేక – మరియిత – రాజ్యముఖ్యస్థానాన్ని అలంకరించగూడదా?


మరపురాని జైజవాన్, జైకిసాన్ అనే నాలికేళాలనవేసి మనలను మళ్ళీ మనుష్యులగా జేసిన శాస్త్రి అనే మహాకర్త మన కబ్బుతుందని కలగన్నామా? అట్లే, భావి తరంవారి భాగ్యంకొలది దక్కినదైతే ఈ గిరిని మించిన మరొక గిరి సంప్రాప్తం కాగూడదా?

గిరి అనగా కొండ, పర్వతం. సంకట సమయంలో ప్రజలకు కొండవలె అండగా వుండేవాడే గిరి. అందువలన, గిరులు ప్రత్యక్షం అవుతూ వుండడమే మనకు, ప్రపంచానికి భద్రమైన స్థితి.

స్థిరమైన నడవడి గిరి ప్రబోధమైతే, ఇతరుల వ్యవహారం గిరగిర తిరిగేది. గుజరాత్‌లో కొందరు శాసనసభ్యులు తమ పక్షాన్ని పీడి దాటుకున్నారు; ఈ నిమిషానికి స్వతంత్రులు, సర్వతంత్ర స్వతంత్రులు, మరు నిమిషానికి మరొక విషపంజరంలో సరేసు! తమిళనాడులో ప్రవిధ మున్నేత్ర కజగానికి స్వతంత్రపార్టీతో పొత్తు కుదిరింది—ఒక ఉపఎన్నికలో— ఈ పార్టీయే కేంద్రానవుండే ఇండికేట్ ప్రభుత్వానికి అండదండలందించి, లాభిస్తున్నది; ఈ ఉపఎన్నికలో ఇండికేట్ అభ్యర్థి వుండడు; సిండికేట్ అభ్యర్థి వుంటాడు; అనగా సిండికేట్ నెదిరించి ద్రవిడమున్నేత్ర కజగం, స్వతంత్రపార్టీ, ఇండికేట్ పక్షం కలిసి నిల్చినవన్నమాట! స్వతంత్ర పార్టీతో కలియగలవు లేదా సవరింపు (సర్దుబాటు) సిండికేట్ విధానంగదా! ఇండికేట్‌కీ విద్య వీ విధాన అవ్వినది! సిండికేట్ ఆయుధాల సన్నిటికీ స్వాధీనం చేసుకుని దానిని గిజగిజ లాడించడం ఇండికేట్ స్వధర్మం కాబోలు! కేంద్రంలో ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని పడగొడదామని దీక్షబూనిన సిండికేట్ పట్ల ఇండికేట్ ప్రతీకారమిది కాదు చున్నది! కేరళలో మార్క్సిస్టులింతటివైనా పరిస్థితిని గ్రహించి అమ్మకమిచినన్ ప్రభుత్వాన్ని కొంతకాలం చేపట్టుతూ జలపరుస్తారా, లేదా? (బెంగాల్‌లో మార్క్సిస్టులను తొలగించి, మిగిలినవారితో ప్రభుత్వం నడిపే కాంగ్రెస్ రాంగ్రెస్ పక్షాన్ని రైటిస్టు రమ్మాన్నట్లు అంగీకరించ నందుకు నంతో షిస్తూ, కేరళలో మార్క్సిస్టులు అద్భుత మిసన్ సృష్టిని ఆదరించరా, కొంతవరకైనా?) ఇటు ఇండికేట్, అటు అద్భుతేట్ రెండూ పిరిగి చెప్పగొట్టినది. ఈ విధంగా రాజకీయంగానలిగి ముక్కకైనాదరమే పిరచిన్నను చిన్నా పిల్ల మీదు బాపినట్టేలుంటే, మేమేమీ చెప్పజాలము. కొన్ని సిండికేట్ పసంగంలో సంఘాత్రిపాద్ అయివంటి దొరణినే వ్యక్తపరచినట్లున్నారు! ఎవరి పిచ్చి వారి కానందం! పీరిని మించిన వారులు బెంగాల్‌లో విపరీతాలు చేస్తున్నారు—వారిది తప్పొప్పల అని మీరంటున్నారు—ఇది మాత్రం నిజమే. ఇంతకూ వారెవరంటున్నారు? అమాత్ బాలీ, తోమాల్ బాలీ, సరోజ్ బాలీ, నాగల్ బాలీ (అది బెంగాల్ వసంతం—హిందీ అయితేం: పొమారామత్, తిమారాయత్, సరోకామత్, నాగల్‌మత్ - తెలుగు తర్జుమా: మా నివాసం, మీ నివాసం, అందరి నివాసం నాగ్గల్ నివాసం) ఇంకా వివరంగా నారతని అడుగు ఉన్నారా, వినండి. అమార్‌నామ్, తోమార్‌నామ్, నకల్‌నామ్ నీల్‌నామ్ (హిందీ: హమారానామ్, తుమారానామ్, సకోకారానామ్ నీల్‌నామ్—తెలుగు: మాపేరు, మీపేరు, అందరిపేరు ఆదే నీల్‌నామ్). ఇంకా, ఇంకా వినండి.

—కొరవ 7 వ పేజీలో



## వివాహమునకు – ముందు – వెనుక పోయిన యవ్వనమును తిరిగా పొందండి.



శీఘ్రస్ఖలనం, వీర్యలోపం, నపుంసకత్వం, స్వప్నస్ఖలనం, నరాల బలహీనత, అజీర్ణం, మలబద్ధకం మొదలగు వ్యాధులకు నిపుణులైన డా॥ సూరజ్ చౌదరిగారి ని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి. 16/112, గుంటూరు.

మంగళగిరిరోడ్డు R. T. C. బస్టాండు ఎదురు. గుంటూరు—1.




## గమనిక

నగరంలో దూప్లికేటు బీడీలు కనబడుటచే బీడీ అభిమానులు గణేష్ బీడీ లేబిల్లును గుర్తించ ప్రార్థన

ఏజంటు: బాషు అండ్ కో

వేలూరు N. A.

పో. బా. నెం. 23. ఫోన్: 617.


## లోకవృత్తం

లోక్ సంచారి

- చైనా అంటే జపాన్‌కు భయకారణాలేవిటి? –ప్రధాని వివరణ
- త్రినిదాద్ సంక్షోభం; అమెరికా అణిస్తే రష్యా ప్రచారానికి అస్కారం!
- మానవత్వాన్ని మరువని ఇజమేదైనా వృద్ధిపిస్తే అది వెలుగు నిస్తుంది—అంతవరకు సహజీవనం తప్పదు!
- కాంబోడియా ఉద్ధరణ—ఆసియా రాజ్యాలు

జపాన్ శక్తి పెరుగుతున్నది. ఆర్థికంగా మళ్ళీ బలపడింది, ఆ బలం పెరుగుతున్నది. అమెరికా రక్షణలో జపాన్ వున్నప్పటికీ, అమెరికన్ జపానీ స్థావరాల విషయమై అభిప్రాయ భేదాలు, రష్యా—జపాన్ సంబంధాలు మెరుగవుతున్నాయి. సహాయంతో సైబీరియా అభివృద్ధి చేస్తున్నది. చేపలుపట్టే విషయంలో, కురిల్ దీవుల విషయంలో జపాన్‌తో రష్యా పేచీలున్నప్పటికీ, జపాన్‌తో మైత్రిని సాధించడానికే సోవియట్ యూనియన్ పూనుకున్నది. రష్యా బలం ఈనాడెంతటిదో చెప్పనవసరం లేదు. అయినా రష్యా అంటే జపాన్ భయపడడంలేదు.

కాని చైనా వల్ల భయం వున్నదని జపాన్ అంటున్నది. చైనాతో వ్యాపారం పెంచుకోవాలని జపాన్ కోరుతున్నది, ఉభయులమధ్య అనేక వర్తకాలు సంప్రదింపులు జరిగినా, మెరుగుపడలేదు. చైనా ప్రధాని చౌ-ఎన్-లాయ్ అన్నారు: "జపాన్ మిలిటరీ తత్వాన్ని అవలంబిస్తున్నది." అని జపాన్ ప్రధానికి కోపం వచ్చింది.


పర్యవసానం: చైనా రాయబారి నిలో వ్యాపార సంప్రదింపులు జరిగాయి. చైనా ప్రధాని సూచించిన ఆరోపణను ఖండిస్తూ జపాన్ రాజధానిలో జపాన్ ప్రధాని ప్రసంగించారు: "మరొక రాజ్యపు పైకి దాడి చేయాలనే ఉద్దేశం మాకులేదు. మిలిటరీ తత్వం ఉపయోగిస్తున్నదని చెప్పడంలో అర్థం లేదు. అంతకుముందు వినయం కానేకాదు."

మనలోమాట: జపాను రక్షణ మంత్రి తమ దేశ రక్షణకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని, నాటో, సైన్యాలు, అమెరికాపై ఆధారం తగ్గించుకుంటూ రక్షణ శక్తిని పెంచుకోవాలని అన్నారు. ఆయన అన్న మాటలను చైనా విమర్శించింది.

ఇదే మిలిటరీ తత్వానికి పునఃప్రవేశమైతే, జపాన్ ప్రజలు ఏమనుకుంటారు? ... ఆయుధశక్తి పెంచుకోవడం, సైనిక ఒప్పందంపై సంతకం చెయ్యడం, రాజ్యాన్ని విస్తరించడం? చైనా, రష్యాతో యుద్ధసన్నద్ధధోరణిని ఎత్తుకుంటే? చైనా లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని, జపాన్ ప్రధాని చైనా విషయంలో జాగ్రత్తగా వుండాలని పేర్కొన్నారు.

ఆసియా రాజ్యాల ఉద్దేశాలు ఇలా ఉన్నాయి —

—కొరవ 7 వ పేజీలో



కుమారి భూదేవి కుమారి శ్రీదేవి

గుంటూరు ఆర్ట్సు కాలేజీలో ఇటీవల జరిగిన కళ్యాణోత్సవ సందర్భమున శ్రీ దొరైరాజ్ నేపథ్య గానముతో శాస్త్రీయ భరతనాట్యము చేసిన శ్రీయుతులు అనూరు శేషాద్రి అయ్యంగార్‌గారి కుమార్తెలు (ఫోటోలు)

కుమారి శ్రీదేవి, కుమారి భూదేవి.

# నెల్లూరు చుట్టుపక్కల

## విలేఖరుల నుండి

### రాకపోకలు

గవర్నరు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి సకుటుంబంగా 7 తేదీ నెల్లూరు వస్తున్నారు; 8 తేదీ రాత్రి మద్రాసు పోయి, అక్కడనుండి ఆకాశంలో లక్నో చేరుకుంటారట. గోపాలరెడ్డిగారు బహుశా 7 తేదీ కాళ్ళకాళెం సందర్శించవచ్చు.

• • •

మంత్రి శ్రీ వెంగళరామానాయుడుగారు రాత్రి రాత్రి నెల్లూరు వచ్చారు; మధ్యాహ్నంనుండి మద్రాసుకు పోయారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి మొన్న వచ్చారు. ఉత్కల బొగులుకారు—రాపూరుల మీదుగా పాలియంత్రానికి వచ్చారు; రేపు వుదయం ప్లేనులో హైదరాబాదు. ఆయన మళ్ళీ 9 తేదీ వస్తారట.

### గోపాలకృష్ణారెడ్డి రాజీనామా పత్రం

మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామా ఇచ్చారు. ఈ సందర్భంలో ఆయన గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి ఒక పత్రము, సీలం సంజీవరెడ్డిగారికి ఒకటీ వ్రాశారు.

బ్రహ్మయ్యగారికి వ్రాసిన దానిలో "జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు నా రాజీనామాను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. నా మిత్రులందరూ రూలింగ్ కాంగ్రెస్‌లో వున్నారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండి, అధికార కాంగ్రెస్‌లోని నా మిత్రులతో ఎన్నిక ఒప్పందాలు పెట్టుకోడానికి మనస్కరించడంలేదు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలలో వారి సహకారాన్ని అభిలషించేముందు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామా ఇవ్వడంతప్ప ఇంకోమార్గం లేదు. ఇన్ని నెలలుగా మీరుచూపిన ఆదరానికి ధన్యవాదాలు. నాయీ చర్యను క్షమిస్తారను".

సిల సంజీవరెడ్డిగారికి వ్రాసిన దానిలో: "మీతో విభేదించవలసిన దురదృష్టం నాకుకలిగిందంటే,అది నాకు సంతోషంగా లేదు. మీవల్ల నాకు విశేషమైన గౌరవ స్థానం వుండికూడా, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షతకు రాజీనామాయిస్తూ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి వ్రాశానని తెలియజేయుటకు విచారిస్తున్నాను.

"నెల్లూరులోని నామిత్రులందరూ అధికార కాంగ్రెస్‌లోవున్నారు. మీలోవుంటూ, అధికార కాంగ్రెస్‌లోవున్న నామిత్రులతో ఎన్నిక ఒప్పందాలకు దిగడం నాకు సంకటంగావున్నది. ఈపరిస్థితుల్లో డి. సి. సి. అధ్యక్షతకు రాజీనామా ఇవ్వడంతప్ప గత్యంతరంలేదు. నా ఈచర్యను క్షమించవలసిందిగా కోరుతున్నాను."

రెండుజాబులు చదివారుగదా! దీనిమీద మనం వ్యాఖ్యానించుకోవల్సింది ఏముంది? గోపాలయ్య మొన్న హార్సిలీ కొండలకు పోయి ముఖ్యమంత్రిని మరొకసారి దర్శించుకొనివచ్చాడట.

### కోవూరు తాలూకా నగ్జలైట్లకుట్ర— మరో 12 మంది అరెస్టు

కోవూరుతాలూకా మర్రిపాడు అడవిలో నగ్జలైట్లు వున్నారనే సమాచారం తెలిసి, 26 తేదీ పోలీస్ దాడి జరిపి చిట్టిబోయిన తిరుపతయ్య, చిట్టిబోయిన పేరయ్య, వడ్డె వద్దెపు వెంకటస్వామి, పొట్ట వీరయ్య, షేక్ రహంతుల్లా, చింతం కృష్ణారెడ్డి, మేనకూరు మస్తానారెడ్డి, షేక్ ఖాసింగార్లను అరెస్టుచేసి, 27 తేదీ కోర్టులో హాజరు పరచింది. వీళ్లవద్ద నగ్జలైట్ సారస్వతం చాల దొరికిందట.

అట్లనే బుచ్చి పోలీస్ 29 తేదీ శ్రీకొలను అడవి ప్రవేశించిన దాడిజరిపి వడ్డె బండి నరసయ్య, వడ్డె బత్తుల రామయ్య, వడ్డె బండి అంకయ్య, భాజాముసాలను అరెస్టుచేసి, కోర్టులో హాజరు పరచారు. వీళ్లందరూ మర్రిపాడు వాస్తవ్యులట.

పార్లపల్లి బాంబుప్రేలుడు దర్యాప్తులో పోలీస్ ఒక పెద్ద కుట్రను కనుగొన్నట్టు తెలుస్తున్నది. నెల్లూరు, కోవూరు తాలూకాల్లో అనేక హత్యలు, దోపిడీ జరుపుటకు నగ్జలైట్లు కుట్రపన్నివుండినట్టు తెలుస్తున్నది. గంతా రమణారెడ్డి మరికొందరు సాయంతో ఈ కుట్ర పన్నినట్టుకూడా తెలుస్తున్నది. కోవూరు తాలూకాలోని ఒకపెద్ద రైతు ఇంటిమీద దాడిజరిపి, అతన్ని హత్యచేయుటకు పథకం సిద్ధమై, దాన్ని నిర్వర్తించుటకు ఆయత్తమైనారని, అది విఫలమైందని, ఈ అరెస్టయిన వారంతా దానికి సంబంధించినవారేనని అంటున్నారు. ఈ 12 మందికాక, పార్లపల్లి బాంబుప్రేలుడుకు సంబంధించి అంతకుముందు ఇద్దరు అరెస్టు చేయబడినారు. అంటే మొత్తం 14 మంది అన్నమాట.

కాళ్ళపాళెం కేసులోకాని, పార్లపల్లి బాంబు కేసులోకాని ఇంతవరకు మొత్తం 31 మంది అరెస్టు గావింపబడినారు. వీళ్ళందరూ మూడవశ్రేణి, నాల్గవశ్రేణి నగ్జలైట్లు. ముఖ్యులు ఇంకా దొరకవలసివుంది. ఈ ముఖ్యుల్లో పైకుట్ర కేసు నాయకుడుగా చెప్పబడుతున్న గంతా రమణారెడ్డి ఒకరు. వీళ్ళకోసం పోలీస్ గాలిస్తున్నది. మొత్తానికి నెల్లూరు పోలీస్ నగ్జలైట్ల వట్టివేతలో, కుట్రలను కనుగొనడంలో క్రమానుగతంగా ముందుకు పోతున్నది, కృషిలో విజయవంతమవుతున్నది.

• • •

నగ్జలైట్లు ఇంతవరకు బెదిరింపు జాబులు వ్రాయడం విన్నాము. ఇప్పుడు టెలిఫోన్లలోకూడా సమాచారం తెలుసుకొంటున్నారని అంటున్నారు. కోవూరు తాలూకాలోని ఒకగ్రామంలో ఒక ధనవంతుని ఇంటికి మధ్యాహ్న సమయంలో ఎవరో ఫోనుచేసి, ఆరెడ్డి ఎక్కడ వడుకునేది, డబ్బు-నగలు ఎక్కడ పెట్టేది మున్నగు వివరాలన్నీ అడిగాడట. ఇంట్లోని పనిమనిషి టెలిఫోను ఎత్తుకున్నదట. తనకావివరాలు తెలియవని జవాబుచెప్పిందట. ఆసంగతి తర్వాత తెలిసికొన్న ఆరెడ్డి మరురోజు మద్రాసుకు ప్రయాణం కట్టాడట. అడిగినవాడు నగ్జలైటోకాదో, వివరాలు ఎందుకడిగాడోమెమో,ఏచిన్నసంఘటన జరిగినా పెద్దరైతులుగావుండేవారు ఈ విధంగా అదిరిపోతున్నారు. డబ్బుదస్కం, నగనట్రా అన్నీ పల్లెటూళ్లనువదలి పట్టణాలకు చేరుకున్నాయి. ఏబ్యాంకులోనూ లాకర్సు ఖాళీలేవు. రాత్రిపూట హాయిగా అరుబయట పడుకునేయోగం ఈవేసవిలో పెద్దవాళ్లకు లేకుండాపోయింది. పెద్దవాళ్లేమిటి,ప్రతిఒక్కరు భయపడుతున్నారు. ప్రాణంమీదికివచ్చి తలుపుతట్టినా, కిటికీలోనుంచి చూచికాని తీసేవాడులేడు. మొత్తానికి పల్లెల్లో భయకంపిత వాతావరణం వుంది.

కాళ్ళపాళెం తర్వాత కొంత వేసవి పాటులోవుండినారు. వినుకొండ తాలూకాలో జరిగిన హత్య, ఈవారంలో కృష్ణజిల్లాలో జరిగిన హత్య-దోపిడి, మళ్లీ ప్రజలకు బెంబేలుకల్గించాయి. ఏమైనా నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు పోలీస్ అప్రమత్తంగావుంది; కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లు చేసింది. అందువల్ల భయానికి అంతగా అస్కారంలేదు. కాని గ్రామాల్లోని పెద్దరైతులు భయపడి తమ ధనానికి నగలకుభద్రత చేకూర్చుకోవడంలో పొరపాటు పడతంతప్ప, తమతమ గ్రామాల భద్రత విషయాన్ని పట్టించుకొంటున్నట్లు లేదు. ఈనాడు గ్రామాలలో భద్రత లేకుంటే, రేపు బస్తీల్లో వుండబోదు. ఈనాడు పల్లెలనుండి దాటవేసి తమ ధనాన్ని కాపాడుకో గలిగామనుకుంటే: రేపు ఆ పరిస్థితులుండవు. అందువల్ల గ్రామాలలోనే వుండి, గ్రామాలకు రక్షణ కల్పించుకోవడం అవసరం. పెద్దరైతులు గ్రామాలను వదలిపెట్టుటకు ప్రయత్నించడమంటే, గ్రామాలను నగ్జలైట్లకు అప్పగించడమేననే విషయాన్ని వారు విస్మరించరాదు.

### జనార్ధనరెడ్డికి నెల్లూరుజిల్లాలో 80 శాతం ఓట్లు చంద్రశేఖరరెడ్డి హామీ

29 తేదీ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారలు తిరుపతిలో శాసనమండలి అభ్యర్థి శ్రీ జనార్ధనరెడ్డి కార్యాలయాన్ని సందర్శించారు. ఒక చిన్న సభ, వుపన్యాసాలు సాగాయి.

శ్రీ చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ జనార్ధనరెడ్డికి నెల్లూరు జిల్లాలో 80 శాతం ఓట్లు రాగలవని తాను హామీయిస్తున్నానన్నారు. చిత్తూరుజిల్లాలోకూడా ముగ్గురు అభ్యర్థుల్లో జనార్ధనరెడ్డే పాపులర్‌గా వున్నట్లు పరాయివారినుండి విని సంతోషించానని అన్నారు. ప్రాంతీయాభిమానంతో తాము జనార్ధనరెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించలేదని, జనార్ధనరెడ్డి సేవాఅర్హతలనుబట్టి తగినవ్యక్తి అని విద్యావంతులు కోరితేనే పెట్టామనికూడా శ్రీ చంద్రశేఖరరెడ్డి చెప్పారు.

### కె. సి. కెనాల్ నీళ్లు-రాయబారం

కలిగిరి రిజర్వాయరులో నీళ్ల అడుగంటాయి. సదరణ కాలువక్రింద అంతకుముందే పారుదల నిల్చిపోయిందని, పైర్లు ఎండిపోతున్నాయని రైతులు ఘోష పెడుతున్నారు. అన్తరణ కాలువక్రిందకూడా ఒక వారంరోజులకంటే మించి పారకపోవచ్చునంటున్నారు. మొత్తానికి దాదాపు 20, 30 వేల ఎకరాలలో పంట దెబ్బతినిపోయేస్థితిసంభవించినట్లే! రైతుల ఈఆందోళనను, అలజడిని శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి మొన్న హార్సిలీకొండలో ముఖ్యమంత్రి దృష్టికితెచ్చి, మే 15 తేదీలోగా కె. సి. కెనాల్ నీళ్లువదలి పైర్లను కాపాడకుంటే, రైతాంగం నష్టపడిపోతుందని చెప్పాడట. చీఫ్‌ఇంజనీరుతో మాట్లాడి, వాళ్లకు అవసరంలేకుంటే, కె.సి. కెనాలు నుండి తప్పక నీరుదింపేట్లు చేయగలనని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారట.

పైర్లో,నార్లో ఎండిపోయేటప్పుడు కె.సి. కెనాల్ నీళ్లువదలమని లబోదిబో కొట్టుకోవడమేకాని, వదలిన సాదృశ్యాలు అంతగావున్నట్లులేదు. ఇప్పుడైనా వదలుతారనే నమ్మకం ఏమీ కల్గడంలేదు. గోపాలకృష్ణారెడ్డిగారి ప్రభావంవల్లనైనా నీళ్లువస్తే సంతోషిస్తాము.

ఈసారి కలిగిరి రిజర్వాయరు క్రింద అధికారికంగా ఎంత విస్తీర్ణం అనుమతించారో, అనధికారికంగా అంత విస్తీర్ణం సాగుచేయబడిందని; అందువల్లనే ఈ నీటి కరవని అంటున్నారు. ఇది నిజమా? నిజమైతే ఆ విధంగా ఎందుకు జరిగింది?

### స్టేట్ బ్యాంకి వసూళ్ళు

నెల్లూరు స్టేట్‌బ్యాంకి హరిజనులు గిరిజనులు తదితర చిన్న రైతులు 1242 మందికి రూ 7,15,000 లు వ్యవసాయ అప్పులివ్వగా, అందులో 1158 మంది రూ 6, 76,000 లు గడువులోగా చెల్లించి వేశారట. అంటే నూటికి 95 పాళ్లు వసూలు జరిగిందన్నమాట. ఇది 18 తేదీ సమాచారం; ఈ పాటికి ఆ కొరవ 5 శాతం కూడా వసూలైపోయి వుండవచ్చు.

అంటే వేలు లక్షలు తినుకునే బడా స్వాములకంటే, చిన్నవాళ్లకే చెల్లింపులో శ్రద్ధ ఎక్కువని అర్థం.

ఈ వసూళ్ల బ్యాంకి సిబ్బందికి, తీసుకున్న చిన్నరైతులకు గౌరవాన్ని చేకూర్చుతుంది.

### రోటరీ ప్రసంగం

రోటరీక్లబ్‌లో చాల అరుదుగా మంచి వుపన్యాసాలుంటుంటాయి. అటువంటి అరుదైనది మొన్న బుధవారం జరిగిన డాక్టర్ ధర్మరాజు ప్రసంగం. 'సిఫ్-సీవార సత్యం'అనేది విషయం. 'జెనిటిక్స్'-శాస్త్ర వ్యవహారాలనుగూర్చి చాల విపులంగా, వుదాహరణపూర్వకంగా, సచిత్రకంగా చక్కగా మాట్లాడారు. విజ్ఞానదాయకంగా, ఆసక్తి జనకంగా వుండినది. శ్రీ అడపాల దేవకుమారరెడ్డి ప్రాజెక్టర్ అపరేట్ చేశాడు. వుపయోగకరమైన ఇటువంటి వుపన్యాసాలను నెలకొకటైనా ఏర్పాటు చేయుమని క్లబ్‌వాళ్లను కోరుతున్నాము.


జమీన్‌రైతు
సంవత్సరాది
సంచిక
వచ్చేవారమే
విడుదల కానున్నది.

డా॥ సి. నారాయణరెడ్డి, సంధ్యగంటి హనుమచ్ఛాస్త్రి, పుండేల, వి. ఎ. కె. రంగారావు, రసిక్, శివారెడ్డి మొదలైన వారి కవితలతో......

బెజవాడ గోపాలరెడ్డి, టి. సి. కొండయ్య, కొడవటిగంటి కుటుంబరావు, సంజీవదేవ్, డా॥ దివ్వా రాధాకృష్ణశర్మ, తిరుమల రామచంద్ర, డా॥ ఇలపావులూరి పాండురంగరావు, కె.వి. రమణారెడ్డి, కాసుబేల హనుమంతరావు, 'రైతు రామయ్య' వగైరాల వ్యాసాలతో......

అచంట శారదాదేవి, కె. రామలక్ష్మి ఆరుద్ర, వాకాటి పాండురంగరావు, డా పెళ్లకూరు జయప్రద, ఆర్. వసుంధర ప్రభృతుల కథలతో......

ఇంకా ఇంకా అనేకం విలువైన రచనలు, చిత్రాలతో, త్రివర్ణ ముఖచిత్రంతో వెలువడుతున్నది.

వెల రూ 1—00 మాత్రమే


### పోతన జయంతి

వర్ధమానసమాజాధ్వర్యాన గత శుక్రవారం వి. ఆర్. హైస్కూలు తోటలో చల్లటి వాతావరణంలో పోతన జయంతి జరిగింది. తెలంగాణా కవి శ్రీ వానమామలై వరదాచార్యులుగారు మళ్లీవచ్చి తన'పోతన చరిత్ర' కావ్యగానంతో వీనులవిందుచేసారు. ముఖ్యంగా ఆయన 'భోగినీ దండకం' చదువుతుంటే అద్భుతంగా వుండింది- పుష్పవృష్టి శివతాండవంలాగా. సభకు శ్రీ మోచర్ల రామకృష్ణయ్య అధ్యక్షతవహించారు. శ్రీ అకిలి మల్లికార్జునయ్య వానమామలైగార్ని సూటయాలై రొఖంతో సత్కరించారు.

### పోస్టల్ ఉద్యోగులు

మూడవ తరగతి పోస్టల్ వుద్యోగుల సమావేశం 26 తేదీ జరిగింది. శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ మస్కారి, రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ టి. జయంత్ గారలు వుపన్యసించారు.

సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ వై. రామారావు, కార్యదర్శిగా శ్రీ ఎల్. గోపాలకృష్ణయ్య ఎన్నుకోబడినారు.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు పాతవి పుట్టి 15 | | 570-00 |
| మొలగొలుకులు కొత్తవి | ,, | 545-00 |
| దొంగసంబ్బా | | 500-00 |
| ఎ. ఇ. బి. 24 | ,, | 575-00 |
| తెల్లకేసర్లు | | 430-00 |
| ఎర్రకేసర్లు | | 410-00 |
| యూశర్లు | | 360-00 |
| ఐ. ఆర్. 8 | | 430-00 |
| సజ్జలు | | 640-00 |
| జొన్నలు | | 600-00 |
| ,, హైబ్రిడ్ | | 480-00 |
| రాగులు | | 540-00 |
| ఉలవలు | తూము 1 కి | 33-00 |
| పిల్లిపెసలు | | 58-00 |
| పచ్చపెసలు | | 53-00 |
| నల్లపెసలు | | 56-00 |
| మినుములు | | 61-00 |
| వేరుశనగకాయలు మణుగు | | 45-00 |


నెల్లూరులో అధునాతన వసతిగృహం

నందా లాడ్జి

బొన్నలగడ్డవారివీధి — నెల్లూరు.

మే 1 తేది ప్రారంభం

మంచి గాలి వెలుతురు, అటాచ్ బాత్‌రూములు, హంస తూలికాతల్పాలవంటి యూఫోమ్ పడకలు మున్నగు ఆధునిక సౌకర్యాలతో రూములుకలిగిన వసతి గృహం.

కార్ల పార్కింగుకు వసతివుంది.

—జి. నారాయణరెడ్డి.
మేనేజరు.

శ్రీ రమణవిలాస్, శ్రీ వెంకటరమణవిలాస్ వారి
సహకారముతో

## శేషారత్నం హత్యానేరం

# భర్త, అడ్వొకేటు వెంకట రత్నానికి జీవిత ఖైదు

గత సెప్టెంబరులో జరిగిన కొత్త కావలి బ్రహ్మ స్త్రీల కళాశాల డిమాన్‌స్ట్రేటర్ శ్రీమతి బి. శేషారత్నం హత్యోదంతం విశేష సంచలనాన్ని కల్గించింది. ఈ కేసుకు సంబంధించిన తీర్పు ఈ రోజు 1 తేది సాయంత్రం మా పత్రిక ముద్రణకు వెళ్ళబోయే ముందుగా వెలువడింది.

తన భార్య శేషారత్నాన్ని హత్యచేసి, ముగ్గురుబిడ్డల్ని గాయపర్చినవ్యక్తి అడ్వొకేట్ వెంకటరత్నమేనని తాను నిర్ణయానికి వచ్చినట్లూ, అతనిపై మోపబడిన హత్యానేరం ఋజువైనట్లు పేర్కొంటూ జిల్లా జడ్జి శ్రీ కె. వెంకటరంగంగారు ముద్దాయికి ఐ.పి.సి. 307 సెక్షన్‌క్రింద 7సం



భార్యను చంపిన న్యాయవాది వెంకటరత్నం

వత్సరాలు కఠినశిక్ష, 302 సెక్షన్ క్రింద జీవితఖైదూ విధిస్తూ తీర్పుచెప్పారు. జడ్జి మెంటు పూర్తివివరాలు ఇంకా తెలియలేదు. ఇంతటి హత్యజరిగి, తనదేదికి సైతం కత్తిగాయాలు తగిలినప్పుడు యీ వుదంతం గూర్చి వివరమైనా తెలిపదని వెంకటరత్నం చెప్పడం జడ్జిగారు నమ్మినట్లులేదు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ కొండా రామచంద్రారెడ్డిగారు; ముద్దాయి పక్షంగా శ్రీ ఎన్. రంగనాథం, ఎన్.వి. ఎల్. నారాయణరావు, కె.ఎ.ఎస్. గుప్త గారలు వాదించారు.



భర్త చేత హతమైన - శ్రీమతి శేషారత్నం.

# మార్కాపురంలో ఒంగోలు సిండికేట్ మహాసభలు

మా ఒంగోలు విలేఖరి పొక కట్ట కాగితాలు పంపాడు-మొన్న మార్కాపురంలో జరిగిన సిండికేట్ కాంగ్రెస్ సభలకు సంబంధించి. అక్కడ వసనాయకాగ్రణులు చేసిన వుపన్యాసాల సారమంతా పిండి పంపించాడు. ఆ వుపన్యాసాలంతా తిరిగేస్తే మాకేమీ కనపడ్డేదు. అంతా పాత చరిత్రే చర్విత చర్వణంగా వల్లించారు. అలనాడు నెల్లూరువేదికమీద వల్లిన వలుకులే మళ్ళీ అక్కడా మైకులో విన్పించారు.

పింటో పావం సిండికేటీయులు అంతా కొత్తకొక్కోవంచినట్లున్నది. కొత్త ఒంగోలుజిల్లా రాజకీయ మహాసభలు మార్కాపురంలో పెద్దఎత్తున జరిగాయి. వస్తానన్న సిండికేట్ నాయకమణి శ్రీమతి తారకేశ్వరి సిన్హా, సి. బి. గుప్తా గారలు రాలేదు. నిజలింగప్పగారు విమానం తప్పిపోగా విరిచింది జరిగిన క్లో సమ్మంటూ 350 మైళ్ళ అడ్డంబడి పరుగున వచ్చి చేరుకున్నారు. నరే, నీలం సంజీవరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రభృతులు, నెల్లూరు నుండి బి.సి. కొండయ్య, రేబాల దమయంతీదేవి వచ్చారు. చేరుకున్నారు. కార్యకర్తలు, ప్రతినిధులనేవారు ఒంగోలు, గుంటూరు, గిద్దలూరు ప్రాంతాల నుండి 2 వేల మంది వచ్చివుంటారు. నరే ఇక మార్కాపురం పట్టణం రంగు తోరణాలతో మున్నాల చేసుకున్నది. వారావు మూటలార్తై బ్యానర్లలు విర

మిమ్మే విద్యుద్దీప కాంతులతో వేదిక అట్టహాసంగా వెలిగిపోయింది. ఈ నాయకుల పుపన్యాసాలు వినేందుకు చుట్టుపక్కల ప్రాంతాలనుండి మొత్తం 20 వేలమంది దాకా ప్రజలువచ్చి వుంటారని అంచనా వేయబడింది.

ఇక ఒంగోలుజిల్లా ఏర్పాటుకు కారణమైన రాజకీయ దురుద్దేశ్యాలనుగూర్చి, మంత్రి కొండా నాగవరెడ్డి రాజకీయాలను గూర్చి కుండబద్దలు కొట్టినట్లుగా మాట్లాడారు. కడకు నీలం సంజీవరెడ్డిగారు కూడా -ఒంగోలుజిల్లా ఎందుకోసం ఏర్పడిందో, ఎవరి తగాదా తీర్చడానికి ఏర్పడిందో త్వరలో తేలుతుందన్నారు. బి. సి. శేషరావుగారోలు మాట్లాడుతూ- ఈ జిల్లాను పొరమంత్రిగారి కోసంగా ఏర్పాటుచేసారు; కలెక్టర్ను ఇతర వుద్యోగుల్ని వేయించుకున్నారు; వచ్చే పంచాయతీ ఎన్నికల్లో ప్రజలుదాగా బుద్ధి చెప్పాలన్నారు.

ఇదివారే జిల్లా పరువుల కుంభకోణాలు, అడవుల గోల్‌మాల్ వగైరా విషయాలకు సంబంధించి ఆంధ్ర మంత్రులపై వచ్చిన ఆరోపణలు గూర్చి కూడా వక్తలు ప్రస్తావించారు. నీలం సంజీవరెడ్డిగారు అన్నారు కదా- ఈనాటి ముఖ్యమంత్రి బాధ్యతాయుత పదవిలో వుండేవారనీ, తనపై సుప్రీంకోర్టు విమర్శలొచ్చే ఆయనకన్నా తెలియకుండా పత్రికలవారి పట్టి తన రాజీనామా

ప్రకటించాననీ, ఇప్పుడు ప్రతిమంత్రి మీదా హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేస్తున్నా దీను కుట్టినట్లుయినా లేకుండావుందని అన్నారు.

ఇక ఈ సందర్భంగానే ఇంకో ముఖ్య ప్రకటన పొకటి వెలువడింది. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో మేము కూడా పోటీ చేస్తాం-అన్నారు. అంతేకాదు గుంటూరు, కృష్ణ, నెల్లూరు లోకల్‌బోర్డు నియోజకవర్గాలనుండి ఎమ్మెల్సీ స్థానాలకు కూడా పోటీ చేస్తాం-అన్నారు. అయితే అభ్యర్థులెవరైందీ యింకా తేల్చి చెప్పలేదు.

ఇంకోవిశేషం సిండికేట్ కాంగ్రెస్ వాణి అయిన 'ప్రజాతంత్ర' పత్రికను శ్రీ నిజలింగప్పగారిచేత వెలువరింపజేసారు. దీని సంపాదకులు బి. సి. కొండయ్యగారే.

ఆఖర్లో ఒంగోలుజిల్లాకు తమ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా శ్రీ బి. సి. శేషరావును వొప్పించాం అన్నారు సంజీవరెడ్డిగారు.

ఇంకా మాట్లాడిన ఇతరవక్తల్లో ఎం. వి. ఎస్. సుబ్బరాజు, నాదెండ్ల భాస్కరరావు, నేగిరెడ్డి బాలిరెడ్డి, దండు రామకృష్ణారెడ్డి, ఎస్. లక్ష్మీనారాయణ, ఇ. బలరామరెడ్డి, బీరాల వై. బి. రావు, కందుకూరు బి. నరసింహారెడ్డి, రేబాల దమయంతీదేవి ప్రభృతులు వున్నారు.

పొలంక నిజలింగప్ప, నీలం సంజీవరెడ్డి, పెండేకంటిగార్లను మార్కాపురం వీధులగుండా పూలవర్షం కురిపిస్తూ వూరేగించారు. -మా. వి.

## కౌన్సిల్ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

దల మూపుతుండిన చంద్రశేఖరరెడ్డికూడా రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని కోరాడు కాబట్టి; ముఖ్యమంత్రికి చిక్కుతీరిపోయింది; వెంటనే రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వానికి 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చేశాడు. అభ్యర్థిని ఎన్నుకోవడంలోకాని, ఆయన అభ్యర్థిత్వం సర్వసమ్మతమైనదని రుజువుచేయడంలో కాని, ముఖ్యమంత్రి ఆమోదముద్ర పొందడంలోకాని నంజీవరెడ్డి ఎంతవైనంగా మేనేజ్ చేయగలిగాడో చూడండి!

రామచంద్రారెడ్డి సహజంగా అనంవారికి అనుకూలుడుకాదు. ముఖ్యంగా సంజీవరెడ్డి అంటే సదభిప్రాయం కలిగినవాడు కాదు. సంజీవరెడ్డికి ఇది తెలుసు. అయినా తనకుతానుగా రామచంద్రారెడ్డిని ప్రోత్సహించి, ఆయన అభ్యర్థిత్వ ఆమోదానికి తాను శ్రమపడి, ఆయన విజయం కాళ్ళకను తాను స్వీకరించాడంటే గొప్ప విషయమే. పాత సంజీవరెడ్డి అయివుంటే, మంత్రి అయినానికి రామచంద్రారెడ్డి మీద పగ సాధించి వుణ్ణు. కాని సంజీవరెడ్డి ఇప్పుడు పరిణతిచెందిన రాజకీయవాది. విరోధిని హితుడుగా చేసుకోవడమనేది నర్చకీయ శ్రీ వి. సి. అంశ్. అది నంజీవరెడ్డిలో బోటు చేసుకున్నందుకు సంతోషిస్తున్నాము; ఈ వైఖరి ఆయన అభ్యున్నతికి సోపానమవుతుంది. తన దూరదృష్టి, స్నేహ వైఖరివల్ల సంజీవరెడ్డి రామచంద్రారెడ్డి విశ్వాసానికి శాశ్వతంగా పాత్రమైనాడు. రామచంద్రారెడ్డిగారు ఈ పరిణామంతో మాటల సందర్భంలో అన్నాడు -"రాజకీయాల్లో ప్రవేశించడంవల్ల నాకు నంకుఖమేమీలేదు. నా మార్గం నిర్దిష్టమైనది. ఈ అరేళ్ళపాటు నాకు బ్రహ్మానందరెడ్డి-నంజీవరెడ్డిగారల మాట చేయవాక్కు" అన్నాడాయన. నంజీవరెడ్డి ఈ విధంగా జిల్లాలో ఒక బలమైన అభిమానిని సంపాదించుకున్నాడు. ఆయన బలమైన అభిమానే కాదు, 'బంగారు పిచుక' కూడా!

రామచంద్రారెడ్డిగారి అభ్యర్థిత్వంలో మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారి మార్పు రాజకీయాలుకూడా పనిచేసి వుంటవచ్చు. గోపాలకృష్ణారెడ్డి మార్పు రామచంద్రారెడ్డిగారి అభ్యర్థిత్వానికి దోహదమిచ్చినా

ఉద్దేశ్యం ఉండవచ్చు. పూర్వాశ్రమంలో గోపాలకృష్ణారెడ్డి సిండికేట్ అభ్యర్థిగా పోటీ చేయమని రామచంద్రారెడ్డిని ప్రోత్సాహపరుస్తుండినారు. ఇప్పుడు ముద్ర పడయినా, రామచంద్రారెడ్డి అభ్యర్థి అవ్వాడు; ఆయన్ను బలపరచే అవకాశం మేగోరుకు కలిగింది. రాజకీయాలు ఒక్కొకసారి ఈవిధంగా కలిసి వస్తుంటాయి!

రామచంద్రారెడ్డి ప్రత్యక్షంగా రాజకీయాలలో ప్రవేశించడం ఇదేపరమంటనా; రాజకీయవాదుల మధ్య మెలగడం ఆయనకు కొత్తకాదు. ఆయనకు సైలెంతప్లుల్లో కూడా మంచి 'గుడ్‌విల్' వుంది. ఈనాడు ఇంత సులభంగా తన అభ్యర్థిత్వానికి బ్రహ్మానందరెడ్డిగారిసమ్మతినిరామచంద్రారెడ్డిగారు పొందగలిగాడంటే అదేకారణం. శాసన మండలి సభ్యత్వంవల్ల ఆయనకు కొత్తగా చిన్న హోదా ఒకటి వస్తేరావచ్చునేమోకాని కొత్తగా వలుకుబడి వచ్చేదేమీలేదు. శాసన మండలిలో ఆయన వుపన్యాసాలు దంచ లేకపోవచ్చుకాని, వుపన్యాసాలు చేసేవారి కంటే క్రియారూపంలో జిల్లాకు ఎంతగానో వుపయోగపడగలడు. వివాదరహితుడు, నిష్కళంక హృదయుడు. జీవితరంగంలో విజయంతప్ప వరాజయమెరుగని వ్యక్తి. రాజకీయ రంగంలోకూడా మరోవిధంగా వుండేదేమీలేదు.

* * *

జార్జ్‌హీల్స్‌లో అప్పుడే ఇంకో రాయబారవర్గం ముఖ్యమంత్రిని కలుసుకొని, రెండోస్థానానికి శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారిని అభ్యర్థిగా నిర్ణయించవలసిందిగా అభ్యర్థించారట. మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వెంకటగిరి రాజాలు, గూడూరు ఎం. ఎల్. ఏ., గూడూరు సమితి అధ్యక్షుడు ఇత్యాదులంతా ఆ రాయబారంలో పాల్గొన్నారట. గోపాలకృష్ణారెడ్డి అభ్యర్థిత్వానికి ముఖ్యమంత్రి సుముఖతేనని తెలిసింది. అంతేకాదు. రామనారాయణుడుగారి సమ్మతిని లాంఛనంగా పొందవలసివుందేట్టుంది. నారాయణుడుగారికి ప్రత్యేకంగా ఇంకొక అభ్యర్థి వున్నట్టులేదు; అందువల్ల గోపాలకృష్ణారెడ్డిగారినే ఆశీర్వదించవచ్చు.

గోపాలకృష్ణారెడ్డిగారు కొంతకాలంగా గుప్తంగా తన అభ్యర్థిత్వానికి ప్రయత్నిస్తున్నట్టుంది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిని ఇదివరకే కలుసుకున్నాడట. గోపాలకృష్ణారెడ్డి మాజీ శాసన సభ్యుడు. 1952 ఎన్నికల్లో పుప్పెనలోనే కొట్టుకొని పోయింది నిలబడినవ్యక్తి. తగిన అభ్యర్థి.

* * *

ఇంతకూ ఎన్. బి. కె. సంగతి ఏమైనట్టు? సాపిరెడ్డిగారు, ఆయనా అనంత పురానికి పోయి ముఖ్యమంత్రిని కూడారట. మొన్న జార్జ్‌హీల్స్ దర్శనాని వాతావరణంలోకూడా దర్శించారట. చంద్రశేఖర రెడ్డి తప్పుకున్నప్పుడు, ఈ ప్రయత్నాలన్నీ వృథా ఏ మోనని పిస్తుంది! ఎన్. బి. కె. స్వతంత్రంగా పోటీచేస్తాడా? కాంగ్రెసువారి ద్రోహం ఆయన వుద్యమంతం, పోటీచేయాలనే సంకల్పంలోనే వున్నట్లు తోచింది.

సిండికేట్ అభ్యర్థికూడా వుండవచ్చునంటున్నారు. నిర్ణయం జరిగినట్టులేదు.

—మా రా. వ.

## జెన్నిన్‌ప్లేయర్‌కు సత్కారం

ఇటీవలే ఢిల్లీపాటు క్రికెట్ క్రీడాకారుడుగా పేరుగన్న శ్రీ బి. కె. జానకిరామయ్య గారిని వారి నెల్లూరు అభిమానులు మొన్న మా 1252 ల పద్యంతో, ప్రశంసా ప్రసంగాలతో సత్కరించారు. డి. ఆర్. ఓ. శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షించిన ఈ సభలో ప్రముఖులు అనం సుబ్బరామరెడ్డి, అనంతరామయ్య, బి. విశ్వనాథంగారలు ప్రసంగించారు. శ్రీ ఎ. ఎన్. రెడ్డి చెప్పుతో, 'రోజ్ ఆఫ్ ఆనర్‌'తో సత్కరించారు.

జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 15-00 |
| 6 మాసములకు | రు. 8-00 |
| విడిప్రతి | రు. 0-30 |

**FOR SALE**

**JAWA 0.5**

**Motor Cycle**

in good condition.

Please contact:

VANAMALI,

c/o Zamin Ryot - Nellore.

### నెల్లూరు సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

**I. A. 189 of 63 O. S 112 of 56**

కె. మల్లికార్జునయ్య వగైరా —పిటీషనర్లు.

కె. పొంటయ్య వగైరా —రెస్పాండెంట్లు.

పైదావాలోని యీక్రింది షెడ్యూలు దాఖలా యుండిన కోర్టు కమీషనరుగారు 9-6-70తేది పగలు 3 గం. నదరు ఆస్తి వద్ద బహిరంగముగా వేలం వేయుదురు.

— ఆస్తి షెడ్యూలు —

నెల్లూరు రిజిస్ట్రేషన్ నెల్లూరు స. రి.లో చేరిన నెల్లూరు స్టోనుహౌసుపేట వద్దుల పరిధిలో మునిసిపల్ వార్డు నెం. 5, డోర్ నెం. 108 మరి యు 109 గల యిండ్లు బాకీస్తలముకు హద్దులు: [తూ] కొట్టారు వెంకోజీరావు యింటి స్థలం [ద] గుర్రం శాంతమ్మ యిల్లు [ప] మెయిన్‌రోడ్డు [ఉ] మహాలక్ష్మమ్మ దేవస్థానం యిల్లు యీ హద్దులలోని 15 అంకణములు మిద్దె ఖండ్రున్నా షుమారు 50 అంకణముల ఖాళీస్తలమున్నూ యిందుకు సంబంధించిన పెంకు పెంకులు, తలుపులు, ద్వారబంధములున్నూ, పైరెండు ఇండ్లమధ్యవుండు గోడలున్నూ, తూర్పుతట్టువుండు తేలు షెడ్డులో నగభాగమున్నూ ఇంటి తూర్పు బాదిస్తళముల్లో సగభాగమున్నూ, యీ సంఖ్యకు ఉత్తరమునవుండే బాయిందు సందున్నూ, పాటతెగినపెంటనే 1/4 భాగం పాటమొత్తం చెల్లించవలెను; మిగతా 3/4 భాగం వారంరోజులలో చెల్లించవలెను. అట్లు చెల్లించనియెడల చెల్లించిన 1/4 వంతు Forfeit చేయబడును.

**Reserved bid price.**

డోర్ నెం 108 రూ. 14000 లు

డోర్ నెం. 109 రూ. 11000 లు

— పి. రాజగోపాలాచార్యులు, కమీషనరు మరియు అడ్వొకేటు.

### అనంతపురం డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో

**S. C. 210 of 69 E. P. 7 of 70**

రెంటాల బాలవెంకట్రమణయ్య —వాది జడ్జిదారు.

కాకిచెట్టి రామసుబ్బయ్య —ప్రతివాది.

వాది అర్జీదారు, ప్రతివాదియొక్క యీ క్రింద కనపరచిన స్థావరాస్తులను తన డిక్రీ మొత్తమునకుగాను వేలంకు కోరియుండగా కోర్టువారు సదరు అర్జీని కోర్టుయెదుట బహిరంగంగా వేలంవేయుటకు 12-6-70 తేది పగలు 10-30 గంటలనుండి నియమించియున్నారు. వేలము పాడదలచువారు హాజరై పాడవచ్చును.

—: షెడ్యూలు :—

అనంతపురం రిజి॥ డి॥ సబ్ రి॥ అనంతపురం తాలూకా మరూరు గ్రామం పొలంలో భూములు వివరం:

1. నర్వేనెం సబ్ డి. నెం. 41-1 ఈ 14-65 ఇం, శిస్తు రూ. 3-11-0 ఇందు 78. (2) సర్వే నెం. సబ్ డి. నెం. 418-2 ఈ 5-34 ఇం శిస్తు రూ. 2-3-0 కింద 78.

—కె. కె. శ్రీనివాసాచార్యులు, అడ్వొకేటు, అనంతపురం.



పేరు పి. పద్మజ వయస్సు 7 సం. పూర్తి అయినది. నాకు సినిమారంగములో ప్రవేశించవలెనను కుతూహలము కలిగినది. నాది ఒక చిన్న కుటుంబము. కావున నాయందు దయ వుంచి ప్రోత్సాహమిచ్చి, డైరెక్టర్లు నన్ను వృద్ధికి తీసుకు రాగలందులకు ప్రార్థించుచున్నాను.

ఏ. పద్మజ,
C/o ఏ. కృష్ణమూర్తి,
17/116 కరణాలవీధి, నెల్లూరు.


## బహిరంగ వేలము నోటీసు

Rc. No. 47/70 22-4-70

1970 సంవత్సరం, మేనెల 15 తేది పగలు 10 గంటలనుండి దర్శి తాలూకా, పొనకొండ (అర్. ఎస్.) గ్రామ పంచాయతీ ఆఫీసువద్ద, ఆ పంచాయతీ కార్య నిర్వాహణాధికారిగారిచేగాని, వారి లిఖిత పూర్వకమైన అధికారము పొందినవారిచే గాని, పొనకొండ (అర్. ఎస్.) బస్సు స్టాండు బంద్గేటు రుసుములు 1-6-70 నుండి 31-3-71 వరకు వసూలు చేసు కొనుటకున్నూ, మారలను వేలము జరుప బడును. ఇతర వివరములు ఆఫీసు పని వేళలయందు తెలుసుకొనవచ్చును. ధరావతు రూ. 100 లు.

పి. రామారావు,
కార్యనిర్వాహణాధికారి,
గ్రామపంచాయతీ ఆఫీసు,
పొనకొండ (అర్. ఎస్.).



పసిరికలు - కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట - నెల్లూరు.





సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)


# చిత్ర జగత్

శ్రీ కొలను బ్రహ్మానందరావు

## ★ నెల్లూరీయుల చిత్రనిర్మాణం: "దేశమంటే మట్టికాదోయ్"
## ★ డబ్బింగులూ-స్ట్రెయిట్లూ
## ★ కొత్తదర్శకుడు వరప్రసాదరావు

### పెళ్ళి సంబంధం

ఈ ప్రివ్యూ చూడదగిన మూడువారాల తర్వాత నా అభిప్రాయం దేనికి అనుకుంటారు మీరు! నిజమే. కొత్తదర్శకుడు మన లిస్టులోకి వచ్చాడు కాబట్టి కొంత చెప్పదల్చుకున్నా.

ఈ దర్శకుడు వరప్రసాదరావు కొన్నేళ్ళగా ఫిలిం పరిశ్రమలోని అన్నిశాఖల్లో పనిచేసి అనుభవాన్ని గడించారు. పుల్లయ్య గారి దగ్గర పనిచేసారు కొన్నాళ్ళు. ఆయన రచయితకూడా. ఈ చిత్రానికి మాటలు ఆయనే రాశారు. జ్యోతిషంలో ప్రతిభావంతుడు. ఇన్ని క్వాలిఫికేషన్స్ కల వరప్రసాదరావు చిత్రానికి దర్శకుడయ్యాడంటే సంతోషించిన వాళ్ళల్లో నేనొకణ్ణి.

తీరా- చిత్రం చూచిన తర్వాత నాకు కలిగిన అభిప్రాయమేమంటే - కథలేదు. ఏకాంక నాటికను సాగదీసి నాటకం రాసినట్లుగావుంది కథ. ప్రెజెంటేషన్లోకూడా మొదటిభాగం నాటక ఫక్కీలోనే సాగింది. రెండోభాగం వేగాన్ని పుంజుకుంది. వాణిశ్రీ నటన బాగుంది. వాణిశ్రీ, విజయనిర్మల, క్రిష్ణ కలసిన క్లైమాక్స్ దృశ్యం బాగుంది. ఆసిను డైలాగులు రసహృదయం కలవారికి నచ్చుతాయిగాని- సామాన్య ప్రేక్షకుడికి అర్థంకాని కవిత్వం జోడించబడింది. ఏమైనా మంచిటేస్టుగల దర్శకుడు వరప్రసాదరావు. అంతే!

### కోటీశ్వరుడు

శివాజిగణేశన్ మూడు పాత్రలు ధరించిన 'దైవమగన్' అనే చిత్రానికి తెలుగు అనువాదం ఇది. మూడుతరాల వేషాలు- మూడు రకాల గొంతులు యీ చిత్రంలో ఇచ్చాడాయన.

ఈ చిత్రాన్ని తెలుగులో స్ట్రెయిట్గా తీయాలన్నా ఆ మాదిరిగా నటించే ఆర్టిస్టు మనకులేడు! అందుకే ఆ చిత్రాన్ని డబ్ చేసిన నిర్మాతలను అభినందించాలి, 'డబ్బింగ్' పద్ధతికి సార్థకత కలిగింది యీ చిత్రం వల్లనే!

శివాజీకి గొంతు అరువిచ్చిన జగ్గయ్యకూడా శివాజీ వాయిసుకి న్యాయం చేకూర్చారు. ఇటీవల విడుదలవుతున్న సినిమాలు తెలుగు చిత్రాలకన్నా యీ డబ్బింగ్ చిత్రమే ఎక్కువ డబ్బులు చేసుకున్నా ఆశ్చర్యంలేదు- ఎందుకంటే కథలోనూ, నటనలోనూ బలం వుంది కాబట్టి!

### 'దేశమంటే మనుషులోయ్'!

ఫిలిం క్రాఫ్ట్సువారు మొగ్గిన మధు ప్రసాద్ స్టుడియోలో 'దేశమంటే మనుషులోయ్' అనే చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు. నిర్మాతలు కె. ఎం. కె. నాయుడు, ఓ. కె. నాయుడు. ఇద్దరూ నెల్లూరీయులు. మన స్వతంత్రపార్టీ ఎం. ఎల్. ఎ. ధనంజుల నరసింహంగారు క్లాప్ కొట్టారు. విశ్వశాంతి పిక్చర్స్ విశ్వేశ్వరరావుగారు కెమెరాస్విచ్ ఆన్ చేశారు. అనురూ ఎం. ఓ. అర్. స్క్రిప్ట్ అందజేయాల్సింది-ఆయన రాలేదు.

ఈ ఫంక్షనుకు శోభనబాబు నాదా చూపాలమ్మగారికి, అయితే అనే కొన్ని వి ...

నిర్మాతలౌతున్నారు. శోభనబాబు హీరో, మహారథి మాటలు.

### 'పెద్దలు మారాలి'

'మనుషులుమారాలి'కి దర్శకత్వం వహించిన మధుసూదనరావు సత్రేమణి సరోజిని నిర్వాహణలో శ్రీ మాతాపిక్చర్స్ వారు 'పెద్దలుమారాలి' చిత్రానికి పాటల రికార్డింగ్ ఉగాదిరోజున విజయాగార్డెన్స్లో ప్రారంభమైంది. జమున, పుష్పకుమారి, నాగభూషణం వగైరా నటవర్గం.

త్రిలంధరహా కలిసి తీస్తున్న ఈ చిత్రానికి శ్రీమతులు ఆదుర్తి, వి. మధుసూదనరావులు కథను, రామలక్ష్మి అద్భుత సంభాషణలను సమకూర్చారు. టి. గోపాలం, లీల సంగీతం బాణీలు కడుతున్నారు. దర్శకుడు పి. సి. రెడ్డి, పర్యవేక్షణ ఆదుర్తి సుబ్బారావు.

'చిన్నారిపాపలు' తర్వాత ఆడవాళ్ళంతా కలిసి తీస్తున్న చిత్రం యిది.

### 'మనసిచ్చిచూడు'

శివాజిగణేశన్, కె. ఆర్. విజయ, సరోజాదేవి నటించిన 'ఇరుమలర్గళ్' చిత్రానికి త్రిలోకచందర్ దర్శకత్వం వహించారు. తమిళంలో విజయవంతంగా నడిచిన యీ చిత్రాన్ని వెలగా రామకోటయ్యగారు తెలుగులోకి అనువదిస్తున్నారు. ఉగాది రోజున రేవతి సౌండ్ స్టుడియోలో ప్రారంభోత్సవం జరిగింది. దీనికి పాటలు, మాటలు శ్రీశ్రీ రాస్తున్నారు.

### శ్రీ. రా.

పి. బి. శ్రీనివాస్, రాధాకృష్ణలు యీ మధ్య అశోకా హోటల్లో పార్టీ యిచ్చారు. విశేష మేమంటే పి. బి. శ్రీనివాస్ ఇంగ్లీషులో Man to moon, Moon to god అనే రెండుపాటలు రాశారు. ఆ రెండూ రికార్డుచేసి, వాటిని విడుదలచేసే సందర్భంలో మద్రాసు విద్యాశాఖమంత్రి నెడుంచెళియన్, ఎ. ఎల్. శ్రీనివాసన్, పద్మభూషణ్ కమల పాల్గొన్నారు.

తెలుగువాడు ఇంగ్లీషులో పాడటం- (సినిమాల్లో భానుమతి పాడింది) ఆ రికార్డును బైటికి పంపడం యిదే మొదలుకాబట్టి ఆ ప్రయత్నాన్ని అభినందిద్దాం, పాట వింటుంటే మన పాటల్ని వింటున్నట్లుగానే వుండింది.

మంత్రిగారు మాట్లాడుతూ ఇంగ్లీషు పాటల్ని కర్ణాటక బాణీలో మెట్టుకట్టి ఆ రికార్డులను ప్రపంచమంతా ప్రచారం గావిస్తే, కర్ణాటక సంగీతంలోని సొగసు ప్రపంచానికి తెలుస్తుందన్నారు.

పి. బి. ఎస్., జానకి కలిసిపాడిన పాటను విన్న తర్వాత ఆయన చేసిన యీ సూచన అభినందనో, అభిశంసనో అర్థం కాలేదు!

---

## ప్రశ్నోత్తరావళి

**కె. వెంకటేశ్వర్లు — నెల్లూరు**

ప్ర: ఒక నిర్మాతకు తన చిత్రానికి పెట్టిన పెట్టుబడి డబ్బు ఆ చిత్రం ఎన్నిరోజులు ఆడితే వస్తుందంటారు?

జ: గట్టిగా నాలుగువారాలు పోతేచాలు- పెట్టుబడి కొద్దిలో అయితే-

**సుబ్బారావు — కావలి**

ప్ర: నంజరాల రాంబాబు భార్య లక్ష్మి రెండోభార్య అవుతుందా? మొదటిభార్య అవుతుందా? చలం అడ్రసు ఏమిటి?

జ: సినిమాలో రాంబాబుకు మొదటిభార్యే! చలం అడ్రసు : నాగార్జుననగర్, మద్రాసు-24.

**పి. నారాయణరెడ్డి — పుత్తేడు**

ప్ర: పద్మశ్రీ పొందిన ఘంటసాల గారి కులం ఏమిటంటారు?

జ: బ్రాహ్మణుడు.

**నారాయణరావు — ముత్తుకూరు**

ప్ర: ఎం. జి. అర్. కు తమిళనాడులో వున్న ప్రాముఖ్యత మరేరాష్ట్రంలోను ఏ ఇతర నటుడికీలేదు. ఎందువల్ల?

జ: అక్కడి ప్రజలకు ఆయనపై వెర్రి వ్యామోహం! ఆయన సేవకూడా తమిళనాడుకేకదా!

**రామ్ వాసు — కావలి**

ప్ర: క్రైం పార్సి గార్భి న మీకు వ్రాసిన గ్రి. గో. రా. కు నటీనటులంటే పక్షపాతం వున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. విలువలకన్నా ఘోరంగా ఛైనాను విమర్శించారు.

జ: ఆయనకు పక్షపాతం వున్నదనుకోను. తన అభిప్రాయాన్ని తెలియచేస్తే తప్పేమిటి!

**సుగుణాకరరావు — గూడూరు**

ప్ర: అన్నపూర్ణమ్మను "పెయిల్" అన్నారు- కారణమేంటి?

జ: ఆ చిత్రం "పెయిల్" అని ఎవరన్నారు!

**ఎస్.ఎం. బాషా సర్వాయపాళెం**

ప్ర: 'మనుషులు మారాలి' చిత్రం జన రంజకం కావడానికి కారణం నటి ఊర్వశి శారదా? దర్శకుడు మధుసూదన రావా?

జ: ఆ యిద్దరివెనుకా పనిచేసిన రచయిత కూడా!

**ఎం. షరీఫ్ — కందుకూరు**

ప్ర: ఇంతటి నాన వదాల కు మనవాళ్ళు

> **ప్రశ్నోత్తరాలు**
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపండి
> కొలను బ్రహ్మానందరావు,
> 7-నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు-17

ప్రాముఖ్యతనిచ్చి చిత్రాలు తీయటం, కత్తులతోపోట్లాట, ఎలకలతోనాట్లాట, అంతాపోకమానలేకపోతోన్న- ఊపిరాడనివ్వకుండా?

జ: వాసుంటని ఎవరన్నారు? అందుకేనండీ యిప్పుడు నిర్మాతలు కొందరు వాళ్ళ దగ్గిరపెట్టుకుని కథలు తయారు చేయిస్తున్నారు.

**ఎం. శేషమ్మ — గూడలి**

ప్ర: జ్యోతిలక్ష్మి అంత వికారంగా నటిస్తున్నది ఎందువల్ల?

జ: ఆమె అంతవికారంగా నటిస్తేనే పైసలు వస్తాయి. కుర్రకారు యిష్టపడుతున్నారుకదా!

**టి. ప్రభాకరరావు — వెంకటగిరి**

ప్ర: ప్రజా నాయకుడు రామారావా? నాగేశ్వరరావా?

జ: తెలుగుజాతికి ప్రజానాయకులున్నారా?

---

# శివారెడ్డి పద్యాలు

### రేగుంటపాళ్లా లెనిన్

కత్తిసుత్తివాలి కమ్యూనిస్టుకలాలు
దేశమయ్యే లెనిను కాకాబట్టి
పెద్ద కొలువుతేను ఆడ్డదేతిరికాక
పొత్తుకోయ్యే పూరు దద్దరిల్లె

సంస్కరణ గాంధి నద్ధర్మచారిత్ర
నెహ్రూ పుణ్యదాత నెమరువేయరు
బయటయింట రక్ష కారాలు చదివారు
చెప్పుకున్నారు గైన దిప్పుటాలి.

### ఎస్ పి విజయరామారావు

విజయరామా-రావు: విన్నంతసిపేరు
గొంతె పదురుబట్టి కొండగుహల
ఆకులంముమెక్కి ఆహ్లాదసాగారు
ఎక్కుకమ్మనిష్ఠ నక్కనైన్లు!

పాలితు కనువిప్పు
యీలాగే వ్యవహారిస్తే యింకేమిటి
కిలా బలముగాదా?
మూలమునెది ఎత్తువేరము మొత్తముతోదా!

### పొన్నపోలు సుభాషిని

కన్నెగులాబి సుభాషిని,
పున్నమ జాబిల్లిరేక పాలువునింపె సి
పిన్నది విజయ కుమారుడు
పన్నపాల పొకటి, పొకటిజాంబకేనరా!

పాలచక్కపూళ్ళ పసివాడు అన్నాడు,
నచ్చిమొగ్గ కంతి పాలుపోయుల
పదుచు, ఆదినాట్లో ఇదిసొంపు ఇదిపెంపు!
గిట్టుబాటుగాదు గింజలితె!

చిక్కుమాలినాస్తి పొక్కడే మగబిడ్డ,
అత్తమామ మిగుల మెత్తనోట్ల
ఆడపిల్లకింతకంటె కావాల్సింది
పేరులేదు స్వర్గమేరాదు!

---

## పంచాంగం

### వైశాఖమాసము

మే 6 తేది మొదలు జూన్ 4 తేది వరకు

### వృష్యర్ధరిష్టం

ఇందు గాలితో కూడిన ఎండలతీవం. శుక్లమున వృష్టి, కృష్ణమున బలహీనమైన చంద్ర యోగమువలన అతివృష్టి అనావృష్టి మిశ్రమం. మహాపాతమున అకస్మికవృష్టి బంగారాది లోహములు, ధాన్యముల క్రమముగా ధరపెరిగెం.

### కర్తరి

మే 11 తేది మొదలు 28 తేది వరకు మట్టి, కొయ్య, రాయి, పనులు చేయరాదు.

### కృత్తిక కార్తె

మేనెల 11 తేది పగలు గం. 1-23 కు కృత్తికకార్తె ప్రవేశం.

### పెళ్ళి ముహూర్తములు

మేనెల 7, 8 తేదీలు పెళ్లిముహూర్తములు

### మేనెల తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 2 | శని | ద్వాదశి | రా | 11-53 గం. |
| 3 | ఆది | త్రయోదశి | రా | 9-53 గం. |
| 4 | సోమ | చతుర్దశి | రా | 8-46 గం. |
| 5 | మంగళ | అమావాస్య | రా | 7-33 గం. |
| 6 | బుధ | వైశాఖశుద్ధపాడ్యమి | రా | 6-58 గం. |
| 7 | గురు | విదియ | రా | 7-01 గం. |
| 8 | శుక్ర | తదియ | రా | 7-28 గం. |

నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

# *** లోకవృత్తం ***

(3 వ పేజీ తరువాయి)

లేదు. ప్రపంచసంస్థ ప్రారంభంలో జరిగిన శాంతి ఒడంబడికలో అపోశబానం. అంతేగాక చైనా వల్లనే జపానుకు అపాయమున్నదిగాని రాజ్యపాలా చైనాపై దాడిచేయలేదు. ఈ అంశాలనుకూడా జపాన్ ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

"యుద్ధంవస్తే అమెరికా స్థావరాలను ఉపయోగపడనివ్వస్తే బంధిస్తాం. ఉప ద్రవం అధికంకాకపోతే అమెరికాసాయాన్ని కోరము. అది మా యుద్ధం." అనికూడా జపాన్ ప్రధాని వక్కాణాడు.

ఇంతగట్టిగా జపాన్ ఎవరి అండచూచు కొని మాట్లాడిందా అని చైనావారు ఇలో చిస్తారు. అటు 'ఇంపీరియలిజం', ఇటు 'సోషల్ ఇంపీరియలిజం' కలిసి మిమ్మల్ని చేయించిన వ్యవహారమది- అని వారు విశ్వసించి ప్రకటిస్తే ఆశ్చర్యపడము.

• • •

ఇంతచిన్న జపాన్ అవస్థ ఒక పెద్ద బారుసురాజ్యంలో ఇబ్బావుండగా, అంత పెద్ద అమెరికా తన కు సమీపంగావున్న ఒక చిన్న రాజ్యంలో ఒక శక్తి ప్రజ్వరిల్లే సరికి ఏమైందో చూడండి. అమెరికా సమీ పాన, దక్షిణానికి ఒకప్రక్కన, క్యూబా వుండే ప్రాంతంలో ఒక రాజ్యం వున్నది. దానిపేరు ట్రినిడాడ్-టొబాగో. పూర్వం బ్రిటిష్ అధీనంలోవుండి విముక్తమై, కామన్ వెల్త్ దేశంగా అనగా ఆస్ట్రేలియావలె స్వతంత్రంగా వున్నది. దీని సమీపాన జమైకా, గయానా వున్నవి. గయానా అంటే చెడ్డిజగన్-బర్న్‌హాం సీమ; జగన్ ప్రతిపక్షంలోనూ, బర్న్ హామ్ అధికా రంలో నేడున్నారు. ఈ ట్రినిడాడ్‌లో ఒక విచిత్రమైనశక్తి విజృంభించింది.

ఆశక్తిపేరు **Black Power** నల్లవారి రాజ్యం. రోడీషియాకిది జవాబు. ఆసీమలో తెల్లవారి రాజ్యం ధీమాగా సాగిపోతే, ఈ సీమలో నల్లవారి రాజ్యం ఎందుకు సాగదు అని నీగ్రో మొదలగు శ్యామవర్ణీయులైన ప్రజానాయకులు కొందరు భావించినట్లు న్నారు. సేనను స్వాధీనం చేసుకున్నారు. వెయ్యిమందిగల మిలిటరీ పూర్తిగా విద్రో హుల వశమైనది. పోలీసులుమాత్రం ప్రభు త్వానికి దక్కినారు. ఈ ప్రభుత్వం తన దాపునవున్న వెనిజులా (లాటిన్ అమెరికా) రాజ్యం ద్వారా అమెరికా, బ్రిటిష్ సీమల సాయం కోరింది. జమైకా, గయానాలు కామన్వెల్త్ సీమలుగనక బ్రిటిష్ విజ్ఞప్తి మేరకు సాయం పంపినవి. బ్రిటన్ అంత దూరంనుంచి ఆశీర్వాదాలుతప్ప మరేమీ పంపలేదు. దగ్గరలోవున్న అమెరికా (ప్రపంచానికి రక్షాతోపాటుగా పోలీస్ జవాను కావలెనివున్న ఆ రాజ్యం) వెంటనే యుద్ధనౌకలను ప్రభుత్వ సాయానికి పంపింది.

క్యూబా తర్వాత లాటిన్ అమెరికాలో (ట్రినిడాడ్ ప్రాంతానికి అవల) జరిగే గందరగోళాలు పాఠకులకు పరిచయమే గదా! ఇప్పుడీ కొత్తసమస్య వచ్చింది.

ట్రినిడాడ్‌లోని బ్యాంకింగ్‌నిండా పెద్దవారి పెత్తనం. ఆయిల్ పరిశ్రమ అమెరికన్ల పెత్తనం. ఈ రెంటిమీదా స్థానికప్రజ లకు తీవ్రమైన అసంతృప్తి చాలకాలంగా పేరుకునివున్నది. తిరుగుబాటుకు మూలం అదే కావచ్చును.

ఈ సమయంలో అమెరికాలోనే (అమెరికా లోనే అనగా నీగ్రోలు స్వయంగా పాలించే రాజ్యంలో) నీగ్రోరాజ్యం-శ్యామ రాజ్యం అనే కేకలు వినిపిస్తున్నవి. ఆసీమ లోనే ఒక ప్రాంతంలో తమ రాజ్యానికి కేటాయింపు చేయవలెనని నీగ్రో నాయ కులు కొందరు కోరుతున్నారు; పోర్లన్నానికి దిగుతున్నారు; అప్పుడప్పుడు హింసతోకూడిన విధ్వంసకాండను జరుపుతున్నారు.

ట్రినిడాడ్‌లోని సంక్షోభం ఆ ఆంశో ళనకు బలమిస్తుంది. దీనిని అమెరికా అణిస్తే సోవియట్ యూనియన్ ప్రచారా నికి కావలసినంత వస్తుసంచయం!

• • •

ఆంచుకనే కాబోలు 'అమానుషమైన ఈ విధానం ఎంతెన్నాళ్లుండగలదు? రక్తపుచిందులు, చెమటబిందువులు, జైళ్లు, కళేబరాలు, గాయపడిన శరీరాలు- ఇదే గదా పరస! ఆధునికమైన కాపిటలిజం ఆదర్శగహితమైనది, భవిష్యత్తులేనిది, అవి నీతి పాలైనది, ఉన్నతభావాలలేని మంద కైనా దారకనిస్థితిలో వున్నది' అని సోవి యట్ రాజ్యనేత (రాజ్యాన్ని పార్టీయే నడుపుతుంది గనక పార్టీనేతకు, రాజ్య నేతకు, ఆ సీమలో అభేద ప్రతిపత్తి) బ్రెజ్నెవ్ లెనిన్ దినోత్సవ సందర్భాన ఒక ప్రసంగంలో వక్కాణాడు.

బ్రెజ్నెవ్ ఇత్యాదులు పాలించే దేశాల పరిస్థితిని గురించి ఇతరు లేమనుకుంటు న్నారో పాఠకులెరుగుదురు. జనప్రతికి కమ్యూనిజం అనేది ఒక రాజకీయ మతంగా పరిణమించిందిగనక ఎప్పటికైనా అంతిమ విజయం తమదేననే ఆత్మవిశ్వాసం (గిట్టని వారు దీనిని గుడ్డినమ్మకం అంటారు) తో రష్యా నాయకుడు ప్రసంగిందాడు.

ఈ నాడు హెచ్చుగా జనం కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర రాజ్యాలలో బ్రతుకు తున్నారు. అందుకు కారణం సైన్సు, టెక్నాలజీ, మేనేజిమెంట్‌ప్రజ్ఞ, పారిశ్రా మిక- వాణిజ్యవిద్య. వీటికి సలాంచేసి, మానవత్వాన్ని మరువని ఇజమేదైనా ఉద్భ విస్తే, అదే ఈ ప్రపంచానికి వెలుగు నిస్తుంది. ఈ లోగా లోకాన్ని శాసించే పద్ధతులన్నీ పాక్షికధర్మంతో సహజీవనం చేయక తప్పదు.

ఇది గ్రహించిన బ్రెజ్నెవ్ సహజీవనా నికి అంగీకరించాడు!

• • •

ఇది విన్నారా? కంబోడియాను ఉద్ధ రించడానికి అగ్రరాజ్యాలుకాక ఆసియా రాజ్యాలుకూడా పూనుకున్నవి. ఇందులో మనం, మలేషియా, ఇండొనీషియా ముఖ్యులం. ఈ హేతువుద్వారానైనా యీ మూడు రాజ్యాలకు గాఢమైన సన్ని హితత్వం ఏర్పడితే, తూర్పాసియా-ఆగ్నే యాసియా ప్రాంతాన శాంతికి, భయరాహి త్యానికి ఒక సోపానం ఏర్పడుతుంది.

• • •

అమెరికన్ వెస్టింగ్‌హౌస్ కంపెనీ, జపానీ మిత్సుబిషి చేతులుగల్పి, కొన్ని ప్రాంతాలలో తమతమ సరుకులు పోటీ లేకుండా అమ్ముకునే పథకం వేసుకోవడం చట్టప్రకారం నేరంగనక ఆ రెండు కంపె నీలను అమెరికాలో ప్రాసిక్యూట్ చేస్తున్నారు.

• • •

ఖాట్మండు (నేపాళం)లో స్వయంభ నాథాలయంలో అమెరికన్ హిప్పీలు అంబుడునందలమంది గత మంగళవారం నాడు రాత్రి జాగారంచేసి ధ్యానం చేశారు. దీపకిణలు చేతుల్లో పెట్టుకుని ఊరేగింపుగా ఆ సాయంత్రం వారు ఆలయానికి వచ్చారు. జాగారంలో వారు గంజా, భంగి వగైరా లను పవిత్రమైన పదార్థాలను సేవిస్తూ కాలక్షేపం చేశారు. సంపన్న కుటుంబా లోని కొందరు అమెరికాలో హిప్పీలై పోతు న్నారు. ముసుపు యీ రకప్ లో పేను తోచనివారు నగ్నమునులయ్యేవారు. అమెరి కన్లు అర్ధనగ్నంగా దిమ్మరులైపోతున్నారు. ఈ వింత కొన్నాళ్ళు సాగి ఆగిపోతుంది. దాని భవిష్యత్తంతే!

## వారం....వారం

(3 వ పేజీ తరువాయి)

దీన్‌కానిక్, అమార్‌బజ్, దీన్‌కా బేర్‌మన్ అనిల్ బేర్‌మన (తెలుగు: చైనామార్గం మనమార్గం, చైనా ఛేర్మన్ మన ఛెర్మన్ హిందీ అనువాదంలోకి బెంగాలీమాటలే సరి పోతవి గనక వేరుగా హిందీ తర్జుమా నివ్వలేదు.) విరిశేకలిని- వీరి చేష్టలో, వర్ణనాతీతం. విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ కార్యాలయాలలో దూరడం, గాంధీ (మళ్ళీ మాట్లాడితే మార్క్స్- ఎంగెల్స్-లెనిన్‌కూడా కోపం ఎక్కువైతే, (ఎందుకంటే మావో అనే జ్యోతి వుండగా నవ్ ఆ పాతకాగడాలెందుకు?) బొమ్మలు, గ్రంథాలు ధ్వంసం చేయడం, ఇతర వరి కరాలు, గ్రంథాలు వగైరా తగలబెట్టడం- ఇవీ కార్యక్రమాలు. వీరు చెప్పినట్లు మనం అంగీకరిస్తే మంచివాళ్లం. లేకపోతే శాస్తి తప్పదు. ఈ విధానాన్ని ఒక ధర్మదీక్షగా గైకొని నక్సలైట్లు చెలరేగిపోతున్నారు. ఈ ఉద్ధృతాన్ని అణపడానికి కేంద్రం శాసనం తేబోతున్నది. అమలుపరిస్తే ఇప్పటి శాసన శక్తి వల్లనే చాల పని జరుగుతుంది. కాని శివసేనతో రాజీపడేవారికి నక్సలైట్లకు రాజ కీయంగా దీటానేశక్తి వున్నదా? బొంబాయిలో కమ్యూనిస్టులను అణపడానికి శివసేనను ప్రోత్సహించినట్లే, బెంగాల్‌లో నక్సలైట్లను దీకొనడానికి మరొకసేనను లేస్తారా? మార్క్సిస్టులే నక్సలైట్లను దీకొంటే అక్కసేన రాదు. మార్క్సిస్టులు నక్సలైట్లను ఎదిరిస్తు న్నారని వార్తలు వస్తున్నవి. దీని పరి ణామం చూడవలసివున్నది. కేరళలో మార్క్సిస్టులను – నామమాత్రంగా వుండే నక్సలైట్లను (వెనకటి దురంతం తరువాత, నక్సలైట్ వర్యలు విశేషం పైకిరాలేదు, మార్క్సిస్ట్ గవర్నర్ లే కావలసినన్ని వున్నవి!) ఎదిరించి అచ్యుతమీనన్ ప్రభు త్వం, బెంగాల్‌లో నక్సలైట్లను సంహరించి మార్క్సిస్టులు-గవర్నర్ ధావన్ పాలన చివరకు నిలుస్తవా?

• • •

ఇటువంటి దేశ పరిస్థితులలో ఎవడిది పైచేయి? తంత్రంచేత పైకి రాగలవాడిది పైచేయి. వాణ్ణి తన్ని లాక్కుని పొగల్గిన వాడిదే మగసిరి! (మగ అనడంలో అడది అంటే అబల అని మా తాత్పర్యంకాదు, వాడుకలోవున్న ప్రయోగాన్ని మేమూ వాడినాము). ఇందుకై ఆచార్య వామిడి పూడి వెంకటరంగయ్యవంటి పెద్దలు వగవనేల?

ఇప్పటి రాజ్య పద్ధతి తారుమారుగా వుంది. కారణం? రాజ్యాన్ని నడిపేవారి పద్ధతే తారుమారై పోయింది. ఈ దేశాన్ని సదసద్వివేకం గల ధీరుల చేతుల్లో ఎన్నటి కైనా ఎవరైనా పెట్టగల్గితే మనం పడే బాధలన్నీ పోతవి. లేకుంటే ఇదింతే.

తమ ముందుకు వగటివేషాలు వేసు కునివచ్చే రాజకీయ నాయుళ్ళ నిజాయితీని పరిశీలించగల సామర్థ్యం, చైతన్యం వోట ర్లలో కలిగించడం ఆచార్యులవంటివారి కర్తవ్యమని సవినయంగా మనవి చేసు కుంటున్నాము. వయసున వెంకట రంగయ్యగారెంతటి వృద్ధులో, ఉత్సా హాన అంతటి యువకులు. ఇటీవల వారి ప్రసంగా లెవరైనా వింటే అదిరిపోతారు! అంత శక్తివున్నది ఆయన శబ్దంలో!

ఈనాడు దేశాన్ని రక్షిస్తే అటువంటి పెద్దలే రక్షించవలెగాని వయసుకు యువ కులై బుద్ధికి అప్రయోజకులైన వారివలన ఏమీ లాభంలేదు. (వక్రబుద్ధులు కాని అల్ప సంఖ్యాక యువజన శ్రేణికి ఈ వ్యాఖ్య వర్తించదు. వారు అటువంటి పెద్ద లకు బాసటగా నిలుస్తారు.)

• • •

ఇది విన్నారా? అస్సాంలో హైలా కండీ అనే పట్టణంలో వారి సహాయ్యో విద్యార్థినులపై అల్లరిగా వెళ్ళే కొందరు విద్యార్థులను మందలించినందుకు పాంబాక సింహా అనే ఉపాధ్యాయునికి ప్రాణాంతక మైనది. గట్టిగా హెచ్చరించబడిన అల్లరి పిల్లలు మర్నాడు ఆ టీచర్ తలమీద సమ్మెటడ్డి వేసి కొట్టి, పిడుగు, సుండెల్లో పొడిచి చంపినారు. స్కూల్ - కాలేజీ రౌడీలను అణపగలశక్తి దేశంలో ఎన్న టికి వస్తుందో?

• • •

గురు ద్వారాలు పావనమైన వన్ని, వాటిని అపవిత్రంచేసి, కల్లోల రాజకీయా లను వాటిలో తెచ్చిపెట్టినవారి దర్యలను ఖండిస్తూ, మళ్లీ వాటిని పావనం చేయగా నిరై ఒక మహోద్యమాన్ని కి. శే. తారా సింగ్ పుత్రిక స్థాపించినది. తారాసింగ్ ఏం చేశారమ్మా? ఆయన పవిత్రమైన పని ఏమి చేయలేదు గాని, కల్లోలానికి నాంది ప్రస్తావన ఆయనదే గదా!



నా భార్య తిరువెంగళమ్మ 14-4-70 తేది పరమపదించినది. ఆమె కర్మ క్రతువు 6-5-70 తేది బుధవారం నరసరావుపేటలో నా స్వగృహమున జరుప బడునని బంధుమిత్రాదులకు తెలియ చేయడమైనది.

**యెండూరి తిరువెంగళమ్మ**

నరసరావు.

## ప్రకటన

నెల్లూరు సబుకోర్టునందు ఓ. ఎస్. నెం. 46/67 లో వాదిన్ని, ప్రతివాదులన్నూ ఏర్పరచుకున్న రాజీప్రమేయ డిక్రీప్రకారం కావలి తాలూకా కలిగిరి గ్రామంలోని సర్వే నెం. 521-1, యి 0-66 ట్లున్నూ, సర్వే నెం. 627-5, యి 0-38 ట్లున్నూ మొత్తం యి 1-04 ట్లు (యకరా నాలుగుసెంట్ల మాగాణిభూమిని)15-5-70 తేది వుదయం 10 గంటలకు బహిరంగవేలములో విక్ర యించబడును. అదేకోటన మా తాలూకు యావత్తు మెట్ట భూములు 36 ఎకరములు బహిరంగ వేలములో పాటలుపెట్టి కౌలుకి యివ్వబడునని తెలుపడమైనది.

**కొండ్రాజు కృష్ణమూర్తి,**

ప్రావర్డీ కలెక్టరు,

11/189 మాగానివారివీధి,

సంతపేట - నెల్లూరు 1

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

## టెండరు నోటీసు

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, డిస్ట్రిక్టుఆఫీసు,నెల్లూరు, యీదుదిగువవున్నల మొలగొలుకులు F.A.Q ధాన్యము కొనుగోలుచేయుటకుగాను టెండర్లు దాఖలు చేయించున్నారు. టెండర్లు 4-5-70 11 గంటలవరకు తీసుకొని, 12 గంటలకు తెరువబడును. మిగత వివరములు డిస్ట్రిక్టు ఆఫీసు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నెల్లూరులో పొందవచ్చును.

ఫుడ్ కార్పొరేషన్ నెల్లూరు F.A.Q మొలగొలుకులు ధాన్యము క్వింటాలు 1-కి రూ. 66-50 లవంతున C.W.C గోడౌను డెలివరీచొప్పున కొనుగోలుచేయు చును. మిగతా వివరములు ఫుడ్ కార్పొ రేషన్ డిస్ట్రిక్టు ఆఫీసులో పొందవచ్చును.

డిస్ట్రిక్టు మేనేజరు,

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,

నెల్లూరు.

కర్నూలు జిల్లాజడ్జికోర్టులో

O. P. No. 8 of 70

1. M. Fiazuddin 2. M. Azimuddin —Petitioners.

1. Mulla Rahimbi, 2. Ramizabi, 3. Jaibunnisabi —Respondents.

యీ నెంబరులోని అర్జీదార్లు అర్జీలో కనుపర్చిన దరాస్తి దాగంచన్ను స్టేట్ బ్యాంకులో కరెంటు అకౌంటులో కీ. ముల్లా మహబూబ్‌సాబు పేరవున్న మొత్తం రు. 5251-47 పైసలను అర్జీదార్లు తీసుకొను టకు వారసు సర్టిఫికేటు మంజూరుచేయ కోరుతూ పై అర్జీ దాఖలుచేసినందున ఎవ్వరి కైన ఏమైన ఆక్షేపణలున్నయెడల 1970 సం. జూన్ నెల 19 తేది వుదయం 11 గం లకు పైకోర్టువారిసముఖ హాజరై మనవి చేసుకోవలసినదిగా తెలుపడమైనది.


— ఎ. సుందరరామయ్య, అడ్వకేటు.



తలనొప్పి, పెప్పులు ... అదిగో

## అమృతాంజనము

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



# పల్లెల వార్తావళి

## కోట కార్యక్రమాలు

కోట సమితి కార్యక్రమాలకు నాయకులు కొరతేకాని, కార్యక్రమాలు కొదువ లేదు. మంత్రిగారి గిరిలో వారికేవలనైన శ్రీనివాసులు రెడ్డి రోజూ పది కార్యక్రమాలు ఏర్పాటుచేయగలరు. ఎన్నో ప్రారంభోత్సవాలు, ప్రవేశోత్సవాలు, శంకుస్థాపనలు రెడీగావుంటాయి— నాయకుడికోసం ఎదురుచూస్తూ! కోటసమితిలో ఇది అన్నాతులు, విద్యుచ్ఛక్తి సీజనుగా వున్నట్లుంది. వరుస పెట్టి జరుగుతూనేవున్నాయి. ఆ సమితిలో ఈ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వినడుతూహలంగా వుంది. ఒకసారి సంక్షిప్తంగా సమీక్షించవలని శినయ్యను కోరుతున్నాము. చంద్రశేఖరరెడ్డిని జి. ప. కు పంపినందుకు, శీనయ్యను సమితి అధ్యక్షునిగా కలిగివున్నందుకు కోట ప్రాంతం వారికి ఋణపడి వుంటుందేకాని, వారు ఆ ప్రాంతానికి ఋణపడి వుండరని పిస్తుంది. ఏ ప్రతిపక్షనాయకుడో అయితే నిలదీసి ప్రశ్నిస్తాడు— అన్ని అభివృద్ధి కార్యాలా కోటసమితికేనా అని. ఈ సందర్భంలో నాకొక పాతసన్నివేశం జ్ఞాపకాని కొస్తున్నది.

వెంకు రామా నాయుడు గారు జి. ప. చేర్మెనుగా, బెజవాడ శ్రీనివాసులురెడ్డిగారు వైస్‌చేర్మెనుగా వున్నపుడు- నాయుడుగారిమీద ఒక ఆరోపణ వచ్చింది. అంతా కందుకూరు తాలూకాకే చేసుకున్నాడని ఎవరో బెజవాడ గోపాలరెడ్డిగారికి ఫిర్యాదుచేశారు పాపం! గోపాలరెడ్డిగారు తమ ఫిర్యాదు పట్ల సానుభూతి చూపగలరని వారు ఆశించిన్నారు. గోపాలరెడ్డిగారు అన్నారు- కందుకూరు తాలూకా వెనుకబడింది. చేస్తే తప్పేముంది అన్నారు. ఫిర్యాదు చేసిన మనిషి నిరుత్తరుడయ్యాడు. అట్లనే ఒకప్పుడు ఆనం సంజీవరెడ్డికి ఆత్మకూరు తాలూకా తప్ప ఇంకేమీ కనబడ లేదనే విమర్శలు వచ్చాయి. అట్లా కోట సమితిలో కూడా అసంఖ్యాకమైన అభివృద్ధి కార్యాలు జరుగుతున్నాయంటే, మామటుకు మేము హృదయపూర్వకంగా అభినందిస్తాము. పదవులను అలంకార ప్రాయంగా భావించే వారికంటే, అహర్నిశలు పాటుపడేవారు అభినందనీయులు కదా!

ఇటీవల కోట సమితిలో నలుగురు మంత్రులు పర్యటించారు. మన మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, సమాచార మంత్రి శ్రీ వాసుదేవరావు, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు, చేపలమంత్రి శ్రీ అప్పలనాయుడుగారలు వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి 17 తేది ఊనుగుంటపాళెం, ఉత్తమ నెల్లూరు గ్రామాలలో విద్యుద్దీపాలను వెలిగించారు. తిన్నెలపూడిలో ఒక ఆయుర్వేద ఆస్పత్రిని ప్రారంభోత్సవం జరిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి స్వాగతోపన్యాసంలో విద్యుచ్ఛక్తి విస్తరణలో గ్రామస్థులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తామంతా సంజీవరెడ్డి నాయకత్వాన పనిచేస్తున్నామని ప్రకటించారు. శాసనమండలి సభ్యుడు శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి - శ్రీనివాసులురెడ్డి నిస్వార్థ నిరుపమాన సేవలను కొనియాడారు. సంజీవరెడ్డి శ్రీనివాసులురెడ్డిని, విద్యుచ్ఛక్తి శాఖను అభినందించారు. ఎలక్ట్రిసిటీ డి. ఇ. శ్రీ శ్యామసుందర్, ఏ. ఇ. శ్రీ పి. శ్రీనివాసులు కూడా మాట్లాడారు.

విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ బి. కృష్ణమూర్తి నాయుడు అరిబిపాడు, దరఖాస్తు, కోతలపంపు గ్రామాలలో విద్యుత్సారోత్సవం జరిపారు. ఐనాముఖాభివృద్ధిని సాధించిన కోట సమితిని అభినందిస్తూ, ఎక్కువ గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేందుకు వీలుగా విద్యుచ్ఛక్తి బోర్డుకు అప్పు లివ్వవలసిందిగా రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. బాదనం, అన్నంబాక గ్రామాలలో ఆయుర్వేద ఆస్పత్రులకు శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రారంభోత్సవాలు జరిపారు. చిట్టమూరు ప్రెసిడెంటు శ్రీ హనుమంతయ్య నాయుడు, అరవపాళెం అధ్యక్షుడు ఎజి. దశరథరామరెడ్డిగారలు మంత్రికి తమతమ గ్రామాలవద్ద స్వాగతంచెప్పారు. ఎలక్ట్రిసిటీ సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ వై. ఎస్. కె. మూర్తి, వారి సిబ్బంది మంత్రితోటి వుండినారు. శ్రీ ఎద్దల వేణుగోపాలరెడ్డి పల్లిపేటలో మంత్రికి విందు చేశారు.

సమాచారమంత్రి శ్రీ వాసుదేవరావంటే హైదరాబాదులో కూర్చొని కబుర్లు చెప్పడంగాకుండ, ధైర్యంగా ప్రజల మధ్యకుపోయి ప్రత్యేక రాష్ట్రాన్ని వ్యతిరేకించే తెలంగాణా మంత్రి. చాలమంది తెలంగాణా మంత్రులు, తెలంగాణా రాష్ట్రాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్ర ప్రాంతం సభలలో ఉపన్యసిస్తారు. వెంకళరావు, వాసుదేవరావుగార్లు మాత్రం నేరుగా తెలంగాణా ప్రజలమధ్యకేపోయి తమ అభిప్రాయాలు గట్టిగా ప్రకటిస్తారు. అందువల్లే ఈ ఇద్దరు మంత్రులంటే, పరిచయం లేకపోయినా, యీ రచయితకు గౌరవం!

వాసుదేవరావుగారు వాలిరెడ్డిపాళెం, బుర్గావారిపాళెం హరిజనవాడలలో; కొండాపురం గ్రామంలో విద్యుత్సారోత్సవాలు జరిపారు. మద్దాళిలో ఆయుర్వేద ఆస్పత్రిని ప్రారంభించారు. కురుగొండలో 91 మంది హరిజనులకు ఇండ్లస్థలాల పట్టాలు, తలా రూ 100 ల ధనసహాయం అందజేశారు. తెలంగాణా వ్యవలు ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోవలదడంలేదని శ్రీ వాసుదేవరావు చెప్పారు. మంత్రిగారు, సమితి అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డిగారు సింధికేటుమీద వారుగానే పోయారు. బ్రహ్మానందరెడ్డి, ఇందిరాగాంధీగారలు సోషలిజాన్ని సాధించగలరని చెప్పారు. శాసనసభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారుకూడా మాట్లాడారు.

వాసుదేవరావుగారు కోటలో శ్రీ రాధాకృష్ణ కల్చరల్ అసోసియేషన్ ప్రారంభోత్సవం చేశారు. కన్వీనరు డాక్టర్ ఎస్. విజయశంకర్ సంస్థ ఆశయాలను వివరించారు. శ్రీ ఎద్దల వేణుగోపాలరెడ్డి అధ్యక్షించగా, శ్రీ పి. కృష్ణమూర్తి వందన సమర్పణం చేశారు. వెంకటగిరివాసి శ్రీ వి. ఎస్. శాస్త్రి వీరాలిమన్య వికపాత్రాభినయం చేశారు.

చేపల మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడుగారు తిప్పగుంటపాళెంలో విద్యుత్సారోత్సవంజరిపారు; ఊనపాళెం, మూలపడవ, చిన్నతోటలలో ఆయుర్వేద ఆస్పత్రులను ప్రారంభించారు. అప్పలనాయుడుగారుకూడా బ్యాంకుల జాతీయాన్ని సోషలిజం దిశ్యంగా పొగడారు. సమితి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి తూపిలిపాళెం, పెదగోపిందు వద్దెంకు కాలికాలువ వంతెనలు మంజూరు చేయవలసిందిగా మంత్రిని కోరారు.

కోట కార్యక్రమాలన్నిటిలో జి. ప. చేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి పాల్గొని ఉపన్యసించారు. అసిస్టెంటు కలెక్టరు రణేశ్ వన్స్ ఆ పి సరు శ్రీ కె. శ్రీనివాసులు వందన సమర్పణచేశారు, పుత్సాహంగా కార్యక్రమాలను నిర్వహించారు. -మా.వి.

## కుడుపట్టపుపాళెంలో చేపల మంత్రి!

కుడుపట్టపుపాళెం అంటే, ఆ భ్యా రు- శ్రీ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి దత్తత తీసుకున్నగ్రామం. ఈ గ్రామాన్ని చేపల మంత్రి శ్రీ అప్పలనాయుడుగారు సందర్శించారు. ఆదినారాయణరెడ్డిగారి కార్యక్రమాలంటే ప్రత్యేకంగా వుంటాయి. మందిమార్బలం, సందడి సంరంభం ఎక్కువగా వుంటాయి. అప్పుడూ మంత్రిగారి స్వాగతానికి మేళతాళాలలో, బాణసంచాలు, జయజయ ధ్వానాలతో 'శిల్' చేశారు అరెడ్డి.

మంత్రి రామాలయ కళ్యాణమండపానికి శంకుస్థాపనచేసి సభకు విచ్చేశారు. ఎం. ఎల్. ఏ. శ్రీ పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. ఆదినారాయణరెడ్డి, కె. రాఘవులు నాయుడు, బుచ్చి బి. డి. ఓ. అంటనేయులు గారలు పట్టపువాళ్ల పరిస్థితులను వివరించారు. మిత్స్యపారిశ్రామికుల సంఘం తరఫున సమర్పించబడిన వినతి పత్రంలో ఆ ప్రాంతంలో ఒక కో ఆపరేటివ్ సొసైటీని స్థాపించవలసిందని; పట్టపువాళ్లని షెడ్యూల్ జాతులలో చేర్పించాలని; నైలాను లకు అర్థ ఖరీదుకు సరఫరా చేయాలని; మత్స్యపారిశ్రామికులకు ఆధునిక పద్ధతులలో శిక్షణ ఇప్పించాలని; రోడ్డు, విద్యా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు మైపాడు, ఊటుకూరు, పొన్నపూడి వగైరా అనేక పాళాలనుండి వందలాది మంది వచ్చి పాల్గొన్నారు.

మంత్రి అప్పలనాయుడుగారికి బుచ్చిలో బి. డి. ఓ. మత్స్యశాఖ కార్యక్రమాలకు 4½ లక్షల పథకాన్నొకదాన్ని సమర్పించారు. వవ్వేరు పంచాయతీ ఒక వినతి పత్రం సమర్పించింది; 'ఫిషరీస్ రెంటల్స్' సకాలంలో అడ్వాన్సు చేయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సిద్ధీపురంకాలనీ, వవ్వేరు, జన్నవాడ మత్స్య పారిశ్రామికులకుకూడా నైలాను నూలును చౌకగా సప్లయి చేయించవలసిందిగా కోరారు. మంత్రిగారితోటి ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ నాగరాజారావు ప్రభృతులుకూడా పర్యటించారు.

## నెర్నూరుకు కరెంటు

23 తేది, రాపూరుతాలూకా నెర్నూరులో విద్యుద్దీపాలకు, విద్యుచ్ఛాఖామాత్యులు శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రారంభోత్సవం జరిపారు. రాపూరుసమితి అధ్యక్షుడు శ్రీ ఎం. ఆదినారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. అంకులపల్లి, వావిలేరు, వావింటపర్తి, పులికొల్లు గ్రామాలకుకూడా విద్యుచ్ఛక్తి నివ్వవలసిందిగా మంత్రికి ఒక వినతిపత్రం సమర్పించబడింది. మంత్రిగారు ఈ విజ్ఞప్తిని పరిశీలించగలనన్నారు; స్వర్గీయ శ్రీ ఎ. సి., ఆనం సంజీవరెడ్డిగార్ల సేవలను కొనియాడారు. సర్పంచ్ శ్రీ వెంకటనారపరెడ్డిగారి వందనాంతో కార్యక్రమం ముగిసింది. —ఎ. వి.

## పామూరు విద్యుచ్ఛక్తి

కనిగిరితాలూకా పామూరుకు విద్యుచ్ఛక్తి వచ్చింది. 5 లక్షలరూపాయల ఈ స్కీముకు విద్యుచ్ఛాఖాధికారులు రెండు నెలలలోగా పూర్తిచేసి; అందరి ప్రశంసలకు పాత్రులయ్యారు. కావలి డి. ఇ. శ్రీ ఎస్. ఎస్. రావు, ఏ. ఇ. శ్రీ బి. సుబ్రహ్మణ్యం ప్రభృతులకు మా ధన్యవాదాలు. —ఎం. రమణయ్య

## రేబాల పెండ్లి

ఇటీవల జరిగిన ఒకవివాహాన్ని ఆదర్శ వివాహంగా ఒక సమిత్రుడు అభివర్ణిస్తూ వ్రాస్తున్నాడు.

వరుడు రిటైర్డ్ టీచరు, వయస్సు 75 సంవత్సరాలు. వధువు 41 ఏండ్ల కన్య అట. అబ్బాయి పేరు అన్నదాత సీతాపతిరావు, అమ్మాయిపేరు కాళహస్తి కామేశ్వరి.

ఇందులో ఆదర్శమేమిటో ఎంతవెతికినా మాకు కనపడలేదు.

## 8 సిండికేట్ బ్యాంకులు

నెల్లూరుజిల్లాలో బ్యాంకులసంఖ్య పెరిగిపోతున్నది. స్టేట్ బ్యాంకి బ్రాంచిలే జిల్లాలో (అంటే పాతజిల్లా అనుకోండి) పది వున్నాయి. స్టేట్ బ్యాంకితో పోటీపడడమే అన్నట్లు, ఇప్పుడు సిండికేట్ బ్యాంకికొకలా పది అయ్యాయి. ఇవిగాక ఆంధ్రబ్యాంకి బ్రాంచిలు8, సెంట్రల్ బ్యాంకిబిబ్రవున్నాయి. అంటే నెల్లూరుజిల్లాతో కలిపితే జిల్లాలో దాదాపు నలభైదాకా వున్నాయన్నమాట! బ్యాంకిలు పెరిగిన దానివల్ల అవిచేసే సహాయం పెరిగిందా అనేది వేరేప్రశ్న; బ్యాంకి సౌకర్యం రావాలనుకున్నవాడికి నెల్లూరుకు రావల్సిన అవసరం లేకుండా, అక్కడే ఒక బ్యాంకి బ్రాంచి ప్రత్యక్షం కావడం మంచిదే.

మొన్న 25 తేది ఒక్కరోజు సిండికేట్ బ్యాంకివార్లు జిల్లాలో 8 బ్రాంచిలు ప్రారంభించేశారు. అల్లూరు, విడవలూరు, కోట, పొదలకూరు, రాపూరు, కడ, అత్మకూరు, ఉదయగిరులలో వీరికొలు నెలకొన్నాయి. అంతకుముందు ఫిబ్రవరిలో నాయుడు పేటలో ఒకరొకు తెరువబడింది. అంటే నెల్లూరుతో కలిపి మొత్తం పదిశాఖలవు తాయన్నమాట. మాకు ఒకదానికి పరమానందంగావుంది. దాని వుపయోగం ఎంత పరిమితమైనాకాని, రాపూరు ఉదయగిరి వంటి ప్రదేశాలు ఒక బ్యాంకిని చూడగలిగే అదృష్టానికి నోచుకున్నాయంటే, ఆనందమేగదామరి!

అల్లూరు బ్రాంచి ఐస్ప్లాండుకు దగ్గరగా, ఆయుర్వేద వైద్యశాలకు ఎదుటి భవనంలో అతి నిరాడంబరంగా ప్రారంభించబడింది. సభలు గిభలు, వుపన్యాసాలు గివన్యాసాలేమీలేవు. ఏచ్చిన అతిథులకు 'గోల్డ్ స్పాట్' సత్కారం లభించింది. ఈ ప్రారంభోత్సవంలో విశేషం— బ్యాంకి మేనేజరుగా నియమింపబడిన శ్రీ ఎల్. జి. భట్ ఆ సాయంకాలంలోగా 150 అకౌంట్లు సంపాదించ గలిగారు. మొత్తానికి భట్ చాల సమర్థుడుగా కనబడతారు. కష్టపడి పని చేసేవాడుగా కనబడతాడు. భట్ హయాంలో అల్లూరు బ్రాంచి బాగ పాపులర్ కావచ్చు. నెల్లూరు బ్రాంచి ఏజంటు శ్రీ ఎ. ఎస్. చంద్రశేఖరరావుగారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రశేఖరరావు అప్పటికి ఏమిది శాఖలను ఒకేరోజు ప్రారంభింపచేయడం అభినందనీయమైన విషయమే.

## సూళ్లూరుపేట రేట్ పేయర్స్

రేట్ పేయర్స్ కాంగ్రెస్ సమావేశం గూడూరు అడ్వొకేట్ శ్రీ ఎం. శిలా మోహన్ అధ్యక్షతన జరిగింది. షేక్ ఇబ్రహీం, చింతలపూడి శ్రీనివాసులుగారలు ఆశయాలు, నివేదికలు వినిపించారు. మరో అధ్యక్షులు శ్రీ సుందరరాజా, సర్పంచ్ శ్రీ కాళంగి రాజగోపాల్ ప్రభృతులు ఉపన్యసించారు. సంఘానికి సి. శ్రీనివాసులు అధ్యక్షుడిగా; కె. గోపాల్, పి. వి. శాంతకుమార్ ఉపాధ్యక్షులుగా; షేక్ ఇబ్రహీం ప్రధాన కార్యదర్శిగా; వి. మాధవరావు, ఎం. సి. కె. ఎస్. రావు, కె. వి. సుబ్బయ్య సహాయ కార్యదర్శులుగా; చి. కృష్ణయ్య కోశాధికారిగా ఎన్నుకోబడినారు.

## ములుమూడికి వీడ్కోలు


ఈ సెంటరులో రిటైర్ అవుతున్న ప్రాథమికోపాధ్యాయులు ఎం. కోటి (కంద మూరు), బి. అబ్రహాం (ములుమూడి) లకు సోదరోపాధ్యాయులు వీడ్కోలు సన్మానం జరిపారు. వెంకటాచలం బి. ఓ. శ్రీ సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. స్కూల్స్ డిప్యూటి ఇన్‌స్పెక్టరు వగైరాలంతా వుపన్యసించారు. అల్పాహారవిందు జరిగింది.

## పదృవ అగ్నిప్రమాదం

కందుకూరుతాలూకా పదృవ హరిజనవాడలో 15 తేది అగ్నిప్రమాదం సంభవించి 34 ఇండ్లు, గింజగింజాతో సహా బూడిదైపోయాయి. బాగారు సీజను కాలక్షి సంపాదించుకొని దాచిపెట్టుకొన్న ధాన్యగింజ కూడా కాలిపోయింది. ఈ 34 కుటుంబాలవారుదిక్కుతేనివారైపోయారు. ప్రభుత్వము, ప్రజలు కూడా సహాయపడాలని ప్రార్థన. —పొలినేని భీమయ్య

## కోవూరు మరణం

వడునుల ఆస్పత్రి భవనదాత శ్రీ పల్లం రెడ్డి బలరామరెడ్డి 20 తేది కాలధర్మం చెందారు. వారి కుటుంబానికి మా సానుభూతి. —ఇడ్డేపాటి దశరథరామరెడ్డి




(మొదటిపేజీతరువ)

నికి సంబంధించినసమస్య. చట్టం, శాస్త్రం గందరగోళంలో, తెలంగాణాకు న్యాయం చేకూర్చడానికి మార్పులకు అంగీకరించిన బ్రహ్మానందరెడ్డిగారు రాజకీయ మార్పులకు సమ్మతించడంలేదు. రాజీనామా పెట్టానని, మానుకోవడం ఇందుకు కారణం.

ప్రాంతీయ సంఘంలాగానే, తెలంగాణకు ప్రత్యేక కాంగ్రెస్ సంఘం వీర్పాటుకు సమ్మతిస్తే వచ్చే నష్టమేమిటి? అది కూడా జరిగినప్పుడు, రాజకీయవాదుల్లో అసంతృప్తి తొలగిపోతుంది. ఇప్పటికైనా ఈ విషయమై ఆలోచన చేయడం మంచిదేమో. నరసారెడ్డిగారు ఎంత తెలంగాణా నాయకుడైనా, ఆంధ్ర ప్రాంతంవారు ఒప్పుకోకపోతే ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షుడు కాలేడుకదా!

తెలంగాణాకు చెందిన ఒక ప్రముఖ నాయకుడీవిధంగా నాతోచెప్పారు. ఆయన పదవులు ఉండదలచుకున్నాడు కాబట్టి పేరు బయటపెట్టే అధికారం నాకులేదు.

## రామచంద్రపురం ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. 296 of 68 E. P. 69 of 70

నారాయణ మహంతి —డి. హోం.

యర్రా అద్దెమ్మ —జె. డి.

పైనెంబరులో యర్రమోరుదాయాజూ అస్తిని పైకోర్టువారికోయుట 2-6-70 తేదీన వగలు 11 గంటల బాగాయితు బహిరంగముగా వేలం జరుగును. పాడుకొనదలచినవారు పాటపాడకులు కోర్టు నాజరుగారి ఆఫీసు లోను డి. హో. అడ్వొకేటుగారి ఆఫీసు లోను తెలుసుకొనవచ్చును.

—: షెడ్యూలు :—

తూర్పుగోదావరిజిల్లా మండపేట సబ్ డివి॥లో చేర్చిన మండపేట గ్రామకరణాలకు ప్రతివాదికి సంపూర్ణ హక్కుభుక్తములుగల నివేశనస్థలం ఆందలి కాబాయితు ఇలువ పద్దులు, కొలతలు [తూ] 9-144 పి. రాజవిడి [ప] 9-144 పి. పాతగయాబట్ల [ద]20-117మీ.ఇమ్మండి వరసింహం ఇల్లు [ఉ] 20-117 మీ. జల్ల వెజ్జయ్య యిల్లు నడుమ పద్దుల మధ్యస్థమైన నివేశనస్థలం అందలి కాబాయితుల యిల్లు, తలుపులు, ద్వారబంధములు, పైకప్పుతోసహా. వాటి కిమ్మతు రూ. 500 లు, అమినా కిమ్మతు రూ. 1800 లు.

—ఇన్నేటి కిలక్షిరాజు, వాది అడ్వొకేటు.

Edited, Printed and Published by N Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore( A. P.)